# గుండాల దౌర్జన్యం దోపిడి రాజ్యం..!

**నాగం జనార్థన్‌రెడ్డి విమర్శ**
**మార్కండేయ రిజర్వాయర్ పరిశీలనకు వెళ్లిన**
**కాంగ్రెస్ నాయకులపై టిఆర్ఎస్ నాయకుల భౌతిక దాడి**
**పోలీసుల ఎంట్రీతో సద్దుమణిగిన గొడవ**
**అవినీతి పరులను దోషులుగా ప్రజా కోర్టులో నిలబెడతాం**
**అధికార పార్టీ నాయకులు ఎన్నిదాడులు చేసిన**
**ప్రజల పక్షాన పోరాటానికి వెనకడుగు వేయం**
**దాడికి పాల్పడిన టిఆర్ఎస్ గుండాలను అరెస్టు చేయాలని డిమాండ్**



బిఆర్ఎస్ విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు నాగం జనార్ధన్‌రెడ్డి

**బిజినేపల్లి,జనవరి 07 ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఎక్కడ చూసినా అధికార పార్టీ గుండాల దౌర్జర్యం దోపిడి రాజ్యం నడుస్తుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి నాగం జనార్ధన్‌రెడ్డి విమర్శించారు. మండలంలోని మమ్మాయిపల్లి గ్రామ శివారులో నిర్మించ తలపెట్టిన మార్కండేయ రిజర్వాయర్ పనులను పరిశీలించేందుకు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి శనివారం నాగం జనార్ధన్‌రెడ్డి వెళ్లారు. స్థానిక ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి ఆరు నెలల్లో ప్రాజెక్టు పనులు పూర్తిచేసి ఈ ప్రాంతంలోని రైతులకు తాగు, సాగునీరు ఇస్తారని ఆర్భాటంగా ప్రాజెక్టు ప్రారంభోత్సవం చేసి రెండు సంవత్సరాలు గడిచిన, నేటికి చెంచాడు మట్టి తీయలేదని విమర్శించారు. అంతే కాకుండా ప్రాజెక్టు రూపకల్పనలో తమ స్వప్రయోజనాల కోసం డిపిఆర్ ప్లాన్‌ను మార్పులు చేసి పనులు ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నారని అన్నారు. అధికార పార్టీ నాయకులు కేవలం డబ్బు సంపాదనే ధ్యేయంగా వారికి ఇష్టం వచ్చినట్లుగా ప్రాజెక్టు రూపకల్పన చేసుకుని ప్రజల బతుకులను ఆగం చేస్తున్నారని దుయ్యబట్టారు. అవినీతిపరుల ఆగడాలను ప్రజాకోర్టులో ప్రశ్నిస్తామని హెచ్చరించారు. ప్రాజెక్టు కోసం 30 ఎకరాల భూమిని రైతుల నుంచి సేకరించిన ఇప్పటి వరకు నష్టపరిహారం అందించకపోవడంతో రైతులు తీవ్ర మనస్తాపం చెందుతున్నారని అన్నారు. ప్రభుత్వం ఇష్టారాజ్యంగా ప్రజాధనాన్ని లూటీ చేయడమే కాకుండా అవినీతిని ప్రశ్నించిన ప్రతిపక్ష పార్టీల నాయకులపై భౌతిక దాడులకు దిగడం పిరికిపంద చర్యగా అభివర్ణించారు. ఇప్పటికైనా ప్రజలకు ఇచ్చిన హామీలను -మిగతా3లో..



ఓహెచ్‌ఆర్ఎస్‌కు శంకుస్థాపన చేస్తున్న మంత్రి

మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగుళాంబ గద్వాల / నారాయణపేట

# ఫిజికల్ ఎడ్యుకేషన్ చాలా ముఖ్యం..!

## రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్

**మహబూబ్‌నగర్‌బ్యూరో,జనవరి 07 ప్రభాతవార్త :** మనిషి శారీరకంగా, మానసికంగా సామర్థ్యం కలిగి ఉండేందుకు ఫిజికల్ ఎడ్యుకేషన్ చాలా ముఖ్యమని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. శనివారం ఆయన మహబూబ్‌నగర్ జిల్లా పాలమూరు విశ్వవిద్యాలయంలో ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం ఆధ్వర్యంలో రెండు రోజులపాటు నిర్వహిస్తున్న ద ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ రీసెంట్ అడ్వాన్సెస్ ఇన్ ఫిజికల్ ఎడ్యుకేషన్, ఫిట్నెస్ అండ్ స్పోర్ట్స్ సైన్సెస్ 2022 అంతర్జాతీయ సదస్సును జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అన్ని విషయాలతో పోలిస్తే ఫిజికల్ ఎడ్యుకేషన్ చాలా ముఖ్యమని, దీనివల్ల మనిషికి మానసిక ఎదుగుదలతో పాటు, శారీరక సామర్థ్యం, క్రమశిక్షణ అలవడతాయని అన్నారు. పాలమూరు విశ్వవిద్యాలయంలోని ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం అంతర్జాతీయ సదస్సును ఇక్కడ నిర్వహించడం పట్ల ఆయన యూనివర్సిటీ వైస్ ఛాన్స్‌లర్ లక్ష్మీకాంత్ రాథోడ్‌ను, సిబ్బందిని అభినందించారు. మనిషి శారీరకంగా మంచి సామర్థ్యం కలిగి ఉంటేనే మెంటల్‌గా కూడా బాగుంటాడని, తద్వారా చదువుపై దృష్టి సారించడానికి అవకాశం ఉంటుందని, అందువల్ల ప్రతి ఒక్కరు చదువుతోపాటు ఫిజికల్ ఫిట్‌నెస్‌పై కూడా దృష్టి సారించాలన్నారు. పూర్వకాలంలో ఉదయం లేచినప్పటి నుండి పడుకునే వరకు మన జీవన శైలి శారీరక శ్రమతో కూడుకుని ఉండేదని, ఇప్పుడు టెక్నాలజీ పెరిగిపోయిన తర్వాత యాంత్రిక జీవనంలో మనిషి శారీరక కార్యక్రమాలు తగ్గిపోయాయని, జీవన విధానంలో మార్పు రావడం వలన మనుషులు అనేక రోగాల బారిన పడుతున్నారని అన్నారు.



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి

తిరిగి పురాతన సంప్రదాయాలు, జీవన కార్యక్రమాలను పునరుజ్జీవింపజేయాల్సిన అవసరం ఉందని మంత్రి వెల్లడించారు. ఫిజికల్ ఎడ్యుకేషన్‌తో పాటు, మెంటల్ ఎక్సర్‌సైజ్‌లు కూడా విద్యార్థులకు నేర్పించాలని, ఒకటవ తరగతి నుండి పీజీ వరకు అన్ని తరగతుల వరకు ఆయా వయస్సులను బట్టి పరిశోధన చేసి అవి అలవర్చుకునేలా చూడాల్సిన అవసరం ఉందని తెలిపారు. అదేవిధంగా పాలమూరు విశ్వవిద్యాలయంలో క్రీడల అభివృద్ధితో పాటు, ఫిజికల్ ఎడ్యుకేషన్ ఫిట్‌నెస్‌పై కూడా దృష్టి సారించాలని, ప్రతి ఒక్కరిలో ఫిజికల్ ఫిట్‌నెస్ ఉండేలా విద్య విధానం ఉండాల్సిన అవసరం ఉందని మంత్రి అభిప్రాయపడ్డారు. యూనివర్సిటీ ద్వారా ఫిజికల్ ఎడ్యుకేషన్‌పై రూపొందించే పుస్తకాలు, ఇతర కార్యక్రమాలకు తాము సంపూర్ణ సహకారం అందిస్తామని ఆయన అన్నారు. రెండు రోజులపాటు నిర్వహించే ఈ అంతర్జాతీయ సదస్సుకు ఆన్‌లైన్ ద్వారా కూడా ప్రజల అభిప్రాయాలను తీసుకోవాలని ఆయన సూచించారు. అంతకు ముందుపాలమూరు విశ్వవిద్యాలయం ఉపకులపతి ఎల్‌బి లక్ష్మీకాంత్ రాథోడ్ మాట్లాడుతూ ఫిజికల్ ఎడ్యుకేషన్ ద్వారా మనిషి దేనినైనా సాధించవచ్చని అన్నారు. తాను ఫిజికల్ ఎడ్యుకేషన్ ద్వారానే ఒక విశ్వవిద్యాలయానికి ఉపకులపతి కాగలిగానని, అదేవిధంగా దేశంలో ఫిజికల్ ఎడ్యుకేషన్‌కు మంచి భవిష్యత్తు ఉందని తెలిపారు. ఈ రెండు రోజుల సదస్సుకు మొదటిరోజు మలేషియా యూనివర్సిటీ ప్రొ॥ లింబ్ బూన్ హుయ్, మాజీ స్పోర్ట్స్ డైరెక్టర్ నీరజ్ జైన్, మహాత్మాగాంధి విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొ॥ సిహెచ్ గోపాల్‌రెడ్డి, ఆంధ్రప్రదేశ్ మాజీ ఫిజికల్ ఎడ్యుకేషన్ టెక్నికల్ అడ్వైజర్ పి. చిన్నపరెడ్డి, ఏఐయు ఫార్మర్ మెంబర్ సెక్రెటరీ ప్రొ॥ గురుదీప్‌సింగ్, ద్రోణాచార్య అవార్డు గ్రహీత ఎన్. రమేష్, పాలమూరు విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొ॥ గిరిజా మంగతాయారు, కాన్ఫరెన్స్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ కె. విష్ణువర్ధన్‌రెడ్డి, పాలమూరు విశ్వవిద్యాలయం ఓఎస్‌డి టూ వైస్ ఛాన్స్‌లర్ డా. మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు మంత్రి రూ. 3 కోట్ల 30 లక్షల వ్యయంతో నిర్మించనున్న ఓహెచ్ఎస్ఆర్‌కు శంకుస్థాపన చేశారు.

# తెలంగాణ పోలీస్ దేశానికే ఆదర్శం..!



పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో నూతనంగా నిర్మించిన పోర్టువాల్‌ను ప్రారంభిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్



పోలీసుల గౌరవ వందనం స్వీకరిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్



మొక్కను నాటుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**రాష్ట్రంలో శాంతి భద్రతల**
**పరిస్థితి బాగున్నందునే పెట్టుబడులు వస్తున్నాయి**
**మహబూబ్‌నగర్ జిల్లాలో అన్ని**
**హంగులతో నూతన ఎస్పీ కార్యాలయాన్ని నిర్మిస్తాం**
**రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి.శ్రీనివాస్‌గౌడ్ వెల్లడి**

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 07 ప్రభాతవార్త :** నూతన కలెక్టరేట్ మాదిరిగానే మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో అన్ని హంగులతో నూతన జిల్లా ఎస్పీ కార్యాలయాన్ని, నివాస సముదాయాన్ని నిర్మిస్తామని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. శనివారం ఆయన మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో నూతనంగా నిర్మించిన పోర్టువాల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ పోలీస్ పాసింగ్ ఔట్ పరేడ్‌తో పాటు, జనవరి 26, ఆగస్టు 15, కార్యక్రమాల సందర్భంగా నిర్వహించే కార్యక్రమాలకు పోర్టువాల్ అవసరం ఉన్నందున శాశ్వత ప్రాతిపదికన పోర్టువాల్‌ను నిర్మించినట్లు తెలిపారు. జిల్లా కేంద్రంలో అన్ని హంగులతో ఎస్పీ కార్యాలయాన్ని, క్వార్టర్స్‌ను నిర్మించనున్నట్లు మంత్రి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన తర్వాత నేరాలు అదుపులో ఉన్నాయని, పోలీస్ డిపార్టుమెంట్ నిరంతరంగా 24 గంటలు రాత్రి, పగలు పండుగలు తేడాలు లేకుండా పని చేస్తున్నారని ఈ సందర్భంగా ఆయన పోలీసులను అభినందించారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు బాగుండడం వల్లనే ఇతర దేశాలు, రాష్ట్రాల నుండి పెట్టుబడులు వస్తున్నాయని, అదే విధంగా మహబూబ్‌నగర్‌లో కూడా శాంతి భద్రతల విషయంలో చాలా బాగుందని, అందువల్లే ఫుడ్‌పార్కు, ఐటిపార్కు వంటివి వచ్చాయని వెల్లడించారు. పోలీస్ యంత్రాంగంతో పాటు, జిల్లా యంత్రాంగం కూడా చక్కని పరిపాలన అందిస్తున్నదని, పోలీస్, రెవెన్యూ రెండు జిల్లాలకు రెండు కళ్లలాంటివని, ఎస్పీ, జిల్లా కలెక్టర్లు మరింత సమన్వయంతో పనిచేసి మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ఆయన తెలిపారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో హోంగార్డులకు కూడా జీత భత్యాలను ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని, అదేవిధంగా పోలీసులకు రిస్క్ అలవెన్స్‌లు కూడా ఎక్కువ మొత్తంలో ఇచ్చేది తెలంగాణ మాత్రమేనని మంత్రి తెలిపారు. జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు, ఎస్పీ ఆర్. వెంకటేశ్వర్లు, డీఎస్పీ మహేష్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ బెక్కెం జనార్ధన్, మురళి, విక్రమ్‌దేవ్, వెంకట్రాములు, మున్సిపల్ ఛైర్మన్ కెసి నర్సింహులు, మడా ఛైర్మన్ గంజి వెంకన్న, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు బాబురావు, మెనూశ్రీ, రాంబక్ష ఇతర పోలీసు అధికారులు, ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



పోర్టువాల్‌ను ప్రారంభిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్





జిల్లా అధికారులతో మంత్రి శ్రీనివాస్‌గౌడ్

# కల్వకుర్తిలో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత అంబులెన్స్‌లు ఏర్పాటు..

**3 అంబులెన్స్‌లను జెండా ఊపి ప్రారంభించిన ఫౌండేషన్ ఛైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి**



అంబులెన్స్‌లను ప్రారంభిస్తున్న రాఘవేందర్‌రెడ్డి

**కల్వకుర్తి, జనవరి 07, ప్రభాతవార్త:** ఆపదలో ఉన్న పేద ప్రజలకు మెరుగైన వైద్య కోసం కల్వకుర్తి నియోజకవర్గం నుంచి హైదరాబాద్, షాద్‌నగర్ ప్రాంతాల ఆసుపత్రులకు వెళ్లేందుకు నిరుపేద ప్రజలకు సేవా చేయాలనే సంకల్పంతో అంబులెన్స్‌ను ప్రారంభించినట్లు ఐక్యత ఫౌండేషన్ ఛైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి పేర్కొన్నారు. కల్వకుర్తి నియోజకవర్గంలోని ఆమనగల్లు మున్సిపాలిటిలోని ప్రభుత్వాసుపత్రి ఆవరణలో ఫౌండేషన్ సభ్యులు, ఇతర ప్రజా ప్రతినిధులు, ప్రజలతో కలిసి ఐక్యత ఫౌండే షన్ ఛైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి 3 ఉచిత అంబులెన్స్‌లను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య, వైద్యం, నిరుద్యోగ సమస్యనే ప్రధాన ఏజెండాగా పనిచేస్తున్నామన్నారు. తలకొండపల్లి, మాడ్గుల మండలాల పరిధిలోని మరియు పరిసర ప్రాంత ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో ఈ సేవలను ఉపయోగించుకోవాలన్నారు. అంతకు ముందు ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ పరీక్షిత్, తిరుపతిరెడ్డి, మాలేపల్లి సర్పంచ్ శ్రీను, ఫిరోజ్‌నగర్, సర్పంచ్ వెంకటమ్మ, జంగయ్య, గౌరిపల్లి సర్పంచ్ అనురాధ నరేందర్‌గౌడ్, స్వప్న సురేష్, మాజీ సర్పంచ్ పర్వతాలు, నాయకులు బుచ్చిరెడ్డి, పుల్యానాయక్, యాదగిరి, విష్ణువర్ధన్‌రెడ్డి, వెంకటయ్య, శంకర్, ఆశా వర్కర్లు, ఆసుపత్రి సిబ్బంది, ఫౌండేషన్ సభ్యులు తదితరులు ఉన్నారు.

## పేదలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్న సీఎం సహాయ నిధి



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి

**కల్వకుర్తి, జనవరి 07, ప్రభాతవార్త:** అనారోగ్య రీత్య మెరుగైన వైద్యం పొందలేని వారికి సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా కల్పిస్తోందని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. కల్వకుర్తి పట్టణానికి చెందిన ఇక్బాల్ ఖాన్‌కు మంజూరైన రూ.60వేలు, తాండ్ర గ్రామానికి చెందిన అక్కమ్మకు మం జూరైన రూ.56వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి తన నివాసంలో అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ అపన్నహస్తంలా నిలిచిందన్నారు. వైద్యం పొంది ఆర్థిక ఇబ్బందులు కలుగకుండా పేద వారికి సీఎం సహాయ నిధి ఎంతో పారదర్శకంగా టీఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తోందన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ ఏజాస్, గోళి సుదర్శన్‌రెడ్డితో పాటు నాయకులు తదితరులు ఉన్నారు.

# డ్రమ్ సీడర్ విధానంతో లాభాలు అధికం..!

## సులువుగా వరివిత్తే పద్ధతి తగ్గనున్న పెట్టుబడుల ఖర్చు పైలట్ ప్రాజెక్టు కింద రెండు గ్రామాలు ఎంపిక

**లింగాల,జనవరి 07 ప్రభాతవార్త :** వ్యవసాయంలో రోజు రోజుకు పెట్టుబడులు పెరిగి రైతుకు లాభాలు తగ్గిపోతున్నాయి. అంతే కాకుండా కూలీ కొరత కూడా విపరీతంగా వేధిస్తుంది. ఒక ఎకరం పొలంలో వరి పండించాలంటే రైతుకు వచ్చే లాభంకన్నా పెట్టుబడి ఖర్చు అధికంగా ఉంటుందని రైతులు వాపోతున్నారు. దీనితో రైతు వరి పండించాలంటేనే భయపడే పరిస్థితి ఏర్పడింది. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం మొదలుపెట్టింది. రాష్ట్రం వచ్చిన తర్వాత ప్రాజెక్టులు కట్టి నీరుపారుదల పెంచారు. భూగర్భ జలాలు పెరిగాయి. దీంతో చాలామంది రైతులు వరి వేయడానికి ముందుకు వస్తున్నారు. అయితే కూలీల కొరతను ఎదుర్కోవడం, పెట్టుబడి తగ్గించడంపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టిపెట్టింది. అందులో భాగంగానే డ్రమ్ సీడర్ విధానంతో వరి విత్తే పద్ధతిని నాగర్‌కర్నూల్ జిల్లాను పైలట్ ప్రాజెక్టుగా తీసుకుంది.

**గ్రామాలలో జోరుగా అవగాహన కార్యక్రమాలు...**

వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో లింగాల మండలంలోని వివిధ గ్రామాలలో, ముఖ్యంగా పైలట్ ప్రాజెక్టుకింద ఎంపికైన దత్తారం, లింగాల గ్రామాల్లో డ్రమ్ సీడర్ వరిసాగు పద్ధతిపై రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. మండల వ్యవసాయాధికారి ఆధ్వర్యంలో వ్యవసాయ విస్తరణ అధికారులు గ్రామాలలోకి వెళ్లి రైతులను కలిసి డ్రమ్‌సీడర్ పద్ధతి గురించి వివరిస్తున్నారు. యాసంగిలో రైతులు ఎక్కువ మొత్తంలో డ్రమ్ సీడర్ విధానం ద్వారా విత్తుకునే విధంగా ప్రోత్సహిస్తామని చెబుతున్నారు. పైలట్ ప్రాజెక్టు కింద ఎంపికైన గ్రామ పంచాయతీలో డ్రమ్ సీడర్ పరికరాలను రైతులకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని చెబుతున్నారు.





దత్తారం గ్రామంలో డ్రమ్ సీడర్ పద్ధతిలో సాగు చేస్తున్న రైతులు

**లాభాలు వివరిస్తూ ముందుకు...**

డ్రమ్ సీడర్ విధానంతో వరి విత్తుకోవడం వల్ల పెట్టుబడులు తగ్గి లాభాలు పెరుగుతాయని చెబుతున్నారు వ్యవసాయాధికారులు. పంటకాలాన్ని నెలరోజుల ముందే పంట చేతికి వస్తుందని పేర్కొంటున్నారు. ఈ పద్ధతి వల్ల నీటి వాడకాన్ని కూడా తగ్గించవచ్చంటున్నారు. ముఖ్యంగా వ్యవసాయ కూలీల కొరత అధిగమించవచ్చని సూచిస్తున్నారు. వాతావరణంలో వస్తున్న మార్పుల వల్ల నార్లు పోయడం, వరినాటడం ఆలస్యమైతే దిగుబడులు తగ్గుతాయి. నారును నెలరోజుల పాటు పెంచి నారుపీకి నాటడానికి ఎక్కువ మొత్తంలో ఖర్చవుతుంది. ఈ విధానం వల్ల నీటి వినియోగం కూడా ఎక్కువగా ఉంటుంది. అలాంటి సమయంలో డ్రమ్ సీడర్ సాగుతో సమస్యను అధిగమించవచ్చు. డ్రమ్ సీడర్ పద్ధతిలో వరి నేరుగా పొలంలో విత్తుకుంటే పెట్టుబడి తగ్గించి, దిగుబడులు పెంచుకోవడానికి వీలుంటుంది.

**15 కిలోల విత్తనం సరిపోతుంది**



ఎకరాకు డ్రమ్ సీడర్ విధానం ద్వారా విత్తితే 12 నుంచి 15 కిలోల విత్తనాలు సరిపోతాయి. మామూలు పద్ధతిలో అయితే 25 నుంచి 30 కిలోల విత్తనం సరిపోతుంది. ఈ పద్ధతి ద్వారా సమయం ఆదా అవుతుంది. అంతేకాకుండా గింజ గింజకు మధ్య దూరం పెరగడం వల్ల దోమపోటు రాదు. రైతులను ప్రోత్సహించి డ్రమ్‌సీడర్ ద్వారానే విత్తుకునే వారికి అవగాహన కల్పిస్తున్నాం.

**వ్యవసాయాధికారి నాగార్జునరెడ్డి**

**రైతులకు అవగాహన కల్పిస్తున్నాం...**



డ్రమ్ సీడర్ పద్ధతిలో వరి విత్తడం గురించి రైతులకు అవగాహన కల్పిస్తున్నాం. మండలంలోని గ్రామాల్లోకి వెళ్లి సర్పంచ్‌ల ఆధ్వర్యంలో అవగాహన కల్పిస్తున్నాం. మామూలు పద్ధతికి డ్రమ్ సీడర్ పద్ధతికి తేడాలను వివరిస్తున్నాం. కూలీల కొరత విత్తు విధానం నేరుగా రైతులకు వివరిస్తున్నాం.

**ఏఈఓ కె.నరేష్ రాథోడ్**

## విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు అవసరం..

### స్థానిక ఎస్ఐ శివనాగేశ్వర్ నాయుడు



**అమరచింత,జనవరి 07 ప్రభాతవార్త:** విద్యార్థుల కు చదువుతో పాటు మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో దోహదపడుతాయని స్థానిక ఎస్ఐ శివనాగేశ్వర్ నాయుడు అన్నారు. శనివారం జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా వనపర్తి జిల్లా ఎస్పీ అపూర్వరావు ఆదేశాల మేరకు అమరచింత లో జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో కబడ్డీ, వాలీబాల్ క్రీడలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా విద్యార్థులు, యువకులు స్వామి వివేకానంద ను ఆదర్శంగా తీసుకొని దేశ సేవ కోసం అంకితం కావాలని ఆయన విద్యార్థులను , యువకులను కోరారు. అలాగే విద్యార్థులు బాగా చదివి తల్లిదండ్రులకు, పుట్టిన ఊరికి మంచి పేరు తీసుకురావాలని ఆయన విద్యార్థులను కోరారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జర్నలిస్టుల ముఖ్యుల సమావేశం...

**వనపర్తి టౌన్,జనవరి 07 ప్రభాతవార్త:** టీయేడబ్ల్యూజే(ఐజేయు) జర్నలిస్టు యూనియన్ ముఖ్యుల సమావేశం జనవరి 10వ తేదీ ఉదయం 10గంటలకు వనపర్తి జిల్లా పరిషత్ హాల్లో యూనియన్ వనపర్తి పట్టణ అధ్యక్షుడు బి.లక్ష్మణ్ అధ్యక్షతన జరగనున్నట్లు వనపర్తి పట్టణ ప్రధాన కార్యదర్శి ద్వారపోగు మణ్యం తెలిపారు. జర్నలిస్టుల ముఖ్య సమావేశానికి జిల్లా అధ్యక్షుడు గుండ్రాతి మధుగౌడ్ ముఖ్య అతిథిగా రానున్నారని ఆయన తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి మధవరావు, జాతీయ కౌన్సిల్ సభ్యులు నోముల రవీందర్ రెడ్డి, కొంతం ప్రశాంత్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బొలమోని రమేష్, ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు కొండన్న యాదవ్, సీనియర్ పాత్రికేయులు మల్యాల బాలస్వామి, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు నవీన్ గౌడ్, ప్రధాన కార్యదర్శి శివకుమార్, సీనియర్ పాత్రికేయులు పొలిశెట్టి బాలకృష్ణ, కపోర్ల రెడ్డి, ఊశన్న, శ్రీనివాస రావు, కృష్ణయ్య, బాషపాగ రాజు, పికిలి రాము, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి వివిధ పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా స్టాఫర్లు పాల్గొంటున్నట్లు ఆయన సూచించారు. వనపర్తి పట్టణం, వనపర్తి మండలంలని ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ఫోటో జర్నలిస్టులందరు సకాలానికి హాజరై విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## శ్రీవారి సేవలో గణపురం యువత..



**జల్లాఘణపురం,జనవరి07ప్రభాతవార్త:** కలియుగ దైవం తిరుమల వెంకటేశ్వర స్వామి సన్నిధా నం లో జల్లా ఘణపురం గ్రామానికి చెందిన 11మంది యువకులు టీం లీడర్ సంతోష్ కుమార్ ఆధ్వ ర్యంలో భక్తులకు సేవలు అందిస్తూ వారం రోజుల పాటు శ్రీవారి సేవలో కొనసాగుతున్నారు. తిరు మల వెంకటేశ్వర స్వామి సన్నిధానంలో ప్రధాన ద్వారం వద్ద బంగారు వాకిలి సమీపంలో సేవలం దించడంతో పాటు వెంగమాంబ ఆలయంలో అన్నదానం, వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో భక్తులకు రూములు కేటాయించే సీఆర్ఓ అధికారి కార్యా లయంలో సేవలు, స్వామి వారి ప్రసాదాలలో వినియోగించే బాదం పప్పు సేకరణలలో సేవలం దిస్తూ పలువురిచే ప్రశంసలు అందుకుంటున్నారు. ఈ సందర్భంగా శ్రీవారి సేవకులు మాట్లా డుతూ వారం రోజుల పాటు తిరుమల సన్నిధానంలో భక్తులకు సేవలు అందించడం మహానం దంగా ఉందని అన్నారు. స్వామి వారికి సేవలందించడం పూర్వజన్మ సుకృతంగా భావించారు. శ్రీవారి సేవలో సంతోష్ కుమార్, శ్రీనివాసులు, శాంత కుమార్, నాగేష్, అనిల్, ఆంజనేయులు, హనుమంతు, రవి, బీచుపల్లి, శేఖర్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడిపై దాడి హేయమైన చర్య..

### బీటీఏ బహజన టీచర్స్ అసోసియేషన్...

**వనపర్తి టౌన్,జనవరి 07 ప్రభాతవార్త:** నిజామాబాద్ జిల్లాలోని కోటగిరి మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో డ్యూటీ చేస్తున్న గవర్నమెంట్ తెలుగు ఉపాధ్యాయులు ఎం.మల్లికార్జున్ పై అదే గ్రామానికి చెందిన ఆకతాయి మూకులకు ఆగస్టు నెలలో గణేష్ విగ్రహానికి విరాళం ఇవ్వలేదని కుట్ర పెట్టుకొని అతడు నాస్తికుడు పిల్లలకు దేవుడు లేని పాఠం చెప్పడమే కాకుండా విద్యార్థులకు తప్పుడు చరిత్ర చెప్తున్నాడంటూ అభియోగాలు మోపి ఈనెల 2వ తేదీన సోమవారం హెచ్ఎం అనుమతి లేకుండా పాఠశాలలోకి ప్రవేశించి అతని సమక్షంలోనే విధి నిర్వహణలో ఉన్న మల్లికార్జున్ అనే ఉపాధ్యాయుడిని పాఠశాల నుండి బయటకు గుంజి దాడి చేస్తూ అవమానించడం ఒక హేయమైన చర్య, అవమానీయం, ఆక్షేపనీయం అని ఆ దాడిలో పాల్గొన్న వారందరిని వెంటనే అరెస్టు చేసి వారిపై చట్టపరమన కఠిన చర్యలు తీసుకోవాలని బీటీఏ(బహుజన టీచర్స్ అసోసియేషన్) వనపర్తి జిల్లా శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీటీఏ వనపర్తి జిల్లా గౌరవ సలహాదారులు, అధ్యక్షులు బాలస్వామి, చెన్నకేశవులు, ఎస్.వెంకటస్వామి, ప్రధాన కార్యదర్శి నిరంజన్ మౌర్య, కోశాధికారి విజయ్ కుమార్ బాబు, కార్యవర్గం జి.కురుమయ్య, అరుణ్ కుమార్, వెంకటకృష్ణ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయితీ రికార్డుల పరిశీలన..



**జల్లాఘణపురం,జనవరి 07 ప్రభాతవార్త:** మం డల పరిధిలోని సురాయిపల్లి గ్రామ పంచాయితీ కార్యాలయంలో శనివారం రికార్డులను ఎంపీడీఓ విజయ్ కుమార్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయితీలో రికా ర్డుల నిర్వహణ సక్రమంగా చేయాలని అన్నారు. గ్రామపంచాయితీలో ఆదాయ ఖర్చు వివరాలు ఖచ్చితంగా రాయాలని అన్నారు. గ్రామంలోని న ర్సరీని పరిశీలించి విత్తనాలు మొలకెత్తిన బ్యాగు ల్లో విత్తనాలు నాటాలని వన సేవకులకు సూచించారు. గ్రామస్తుల ఆకాంక్షల మేరకు మొక్కలను పెంచాలన్నారు.నర్స రీల నిర్వహణలో అశ్రద్ధ వహించరాదని తెలిపారు.అనంతరం వైకుంఠధామం, డంపింగ్‌యార్డు గ్రామంలోని అభివృద్ధి పనులను తనిఖీ చేశారు. గ్రామంలో శానిటేషన్ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపడేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ బాలస్వామి, పంచాయితీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఈడీ లైట్లకు రూ.1లక్ష కేటాయింపు..

### ఎమ్మెల్యే,కలెక్టర్ షేక్,జడ్పీటీసీ సహకారం మరువలేనిది..

### కృతజ్ఞతలు తెలిపిన శంకరమ్మపేట గ్రామస్తులు...



**మదనాపురం,జనవరి 07 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష నిధుల నుండి రూ.1లక్ష కేటాయింపజేసి గ్రామ అభివృద్ధికి బాట లు వేస్తున్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి సహ కారం మరువలేనిదని మదనాపురం మండలంలో ని శంకరమ్మపేట గ్రామస్తులు సర్పంచ్ పద్మమ్మ, ఉసర్పంచ్ డబ్బ కృష్ణయ్య ఆధ్వర్యంలో పేర్కొన్నారు. గ్రామంలో ఎల్ఈడీ లైట్లను ఏర్పాటు చేయ దానికి కలెక్టర్ మంజూరు చేసిన లక్ష రూపాయల ప్రొసిడింగ్ ను శనివారం జడ్పీటీసీ కృష్ణయ్య యాదవ్ మండల ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి గ్రామస్తులకు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడారు. మండలంలోని గ్రా మాల అభివృద్ధి అంశాలపై స్థానిక ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి కి, జడ్పీటీసీ కృష్ణయ్య యాదవ్ ఎప్పటికప్పుడు చర్చిస్తూ గ్రామస్తుల కళలను సాకారం చేస్తున్నారని వెల్లడించారు. గ్రామానికి నిధులు కేటాయించి అభివృద్ధిలో ముందుకు నడుపుతున్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి కతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మెన్ శ్రావణ్ కుమార్ రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు చాంద్ పాష, సర్పంచులు రామ్ నారాయణ, కురుమూర్తి, బీఆర్ఎస్ నాయకులు ప్రవీణ్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు రాజ్ కుమార్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మనోజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మండలస్థాయి క్రీడా పోటీలు..

### రూరల్ ఎస్సై బి. ఆనంద్



**గద్వాల టౌన్,జనవరి 07 ప్రభాతవార్త :** గద్వాల రూరల్ నేషనల్ యూత్ డే (స్వామి వివేకానంద జయంతి) సందర్భంగా (ఆదివారం) పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో మండల స్థాయి యూత క్రీడా పోటీలను నిర్వహించనున్నట్లు గద్వాల గ్రామీణ ఎస్సై బి. ఆనంద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గద్వాల మండల పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో వాలీబాల్, రన్నింగ్, లాంగ్‌జంప్, క్రికెట్ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎస్సై తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు స్థానిక పోలీస్ స్టేషన్‌లో సంప్రదించి వివరాలు నమోదు చేయించుకోవాలని ఎస్సై బి. ఆనంద్ తెలిపారు. కావున ఈవెంట్స్‌లలో పాల్గొనేందుకు ఆసక్తి గల యువత గద్వాల గ్రామీణ పోలీస్ స్టేషన్‌లో తమ వివరాలు జనవరి 8వ తేదీ సాయంత్రంలోపు నమోదు చేసుకుని క్రీడా పోటీలలో పాల్గొనాలని ఆయన తెలిపారు. ఎస్సై పర్యవేక్షణలో క్రీడా పోటీలు జరగనున్నాయి. కావున క్రీడాకారులు క్రీడాభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ పోటీలను విజయవంతం చేయాలని ఎస్సై ఆనంద్ కోరారు.

# అంధకారంలో గ్రామ అభివృద్ధి..



ప్రజల వద్ద సమస్యలు అడిగి తెలుసుకుంటున్న దృశ్యం

**ధరూర్,జనవరి 07 ప్రభాతవార్త :** మండల పరిధిలోని కోతులగిద్ద గ్రామంలో అభివృద్ధి పనులు జరగక గ్రామ ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్‌కుమార్ అన్నారు. పల్లె నిద్రలో భాగంగా శుక్రవారం రాత్రి కోతులగిద్ద గ్రామంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పల్లెనిద్ర కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం రాత్రి అక్కడే బసచేసి మరుసటి రోజు శనివారం ఉదయం ప్రతి వాడవాడ తిరుగుతూ గ్రామంలో నెలకొన్న సమస్యలను గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ముఖ్యంగా నాలుగు నెలల నుండి కూడా విద్యుత్ దీపాలు లేక గ్రామమంతా అంధకారంలో నిలిచిపోయిందని ఈ విషయంపై గ్రామ సర్పంచ్‌కు తెలియజేసినప్పటికి తనకు పట్టింపు లేకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అలాగే సిసి రోడ్లు, డ్రైనేజీలు లేక మురుగునీరు రోడ్లపై పారుతుండడంతో దోమల బెడద తీవ్రంగా ఉండడంతో అనేక విషజ్వరాలకు గురవుతున్నామని గ్రామస్తులు ఆయనకు వివరించారు. ఈ సందర్భంగా గొంగళ్ల రంజిత్‌కుమార్ మాట్లాడుతూ ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా మారిందని దీనికి నిదర్శనం కోతులగిద్ద గ్రామం అన్నారు. గ్రామంలో వీధిలైట్లు లేక 4 నెలల నుండి గ్రామ ప్రజలు అనేక రకాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాకూడా పాలకుల నిర్లక్ష్యంతో గ్రామంలో ఉన్న అనేక సమస్యలు విలయతాండవం చేస్తున్నాయని ఆరోపించారు. ఎస్సీ, బిసి కాలనీలో ఇళ్లపై విద్యుత్ తీగలు వేలాడుతూ దర్శనమిస్తూ ప్రమాదాలకు గురి చేస్తున్నాయని, అలాంటి సమయంలో ప్రమాదం బారిన పడే అవకాశం ఉందని ఇళ్లపై వేలాడుతున్న విద్యుత్ తీగలను తొలగించాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన క్రీడా ప్రాంగణం మైదానం పంట పొలల్లోనే దర్శనమిస్తుందని ఆ ప్రాంగణంలో ఎలాంటి అభివృద్ధి పనులు చేయకుండా కేవలం పేరుకే క్రీడాప్రాంగణం బోర్డు పాతడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. అలాగే మిషన్ భగీరథ నల్లాలు ఉన్న వాటికి ట్యాప్ లేక దర్శనమిస్తున్నాయని, అనేకచోట్ల మిషన్ భగీరథ నల్లాలను రోడ్డు మధ్యలో వేయడం చాలా విడ్డూరమని అన్నారు. గ్రామంలో చాలా మందికి పింఛన్లు రాక అవస్థలు ఎదుర్కొంటున్నారని, గ్రామంలో ఉన్న పాఠశాలలో 150 మంది విద్యార్థులకు కేవలం ముగ్గురు ఉపాధ్యాయులే ఉండడంతో ఉపాధ్యాయుల కొరత ఏర్పడిందని తెలిపారు. ప్రశించే గొంతుకగా నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఒక వేదికగా ఉంటుందని గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికై జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి లవన్న, ధరూర్ మండల అధ్యక్షులు నెట్టెంపాడు గోవిందు, మండల కార్యదర్శి రాము, ఆర్గనైజింగ్ సెక్రెటరీ శాంతన్న, నాయకులు రంగస్వామి, జమ్మన్న, గ్రామ అధ్యక్షుడు వీరన్న, నాయకులు కెబి రాము, కె.రామకృష్ణ, కృష్ణ,హెచ్ రామకృష్ణ, కె. సూరి, కె. రాము,మల్లేష్, బద్రి, ఎం. మహేష్, కెటిదొడ్డి మండల నాయకులు అంజి, ఏసు, ఉపేంద్ర, మల్దకల్ మండల అధ్యక్షులు విష్ణు, కార్యదర్శి తిమ్మప్ప,నాయకులు ప్రేమ్‌రాజ్, చిన్నరాముడు, లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

### పల్లె నిద్రలో పలు సమస్యల వెల్లువ
### నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా
### చైర్మన్ గొంగళ్ల రంజిత్‌కుమార్



వార్డుల్లో సమస్యలు తెలుసుకుంటున్న రంజిత్‌కుమార్

## మల్దకల్ దేవాలయం సందర్శించిన అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి



లక్ష్మి వెంకటేశ్వరస్వామిని
దర్శించుకున్న అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి

**మల్దకల్,జనవరి 07 ప్రభాతవార్త :** మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మి వెంకటేశ్వరస్వామి దేవాలయాన్ని శనివారం గద్వాల అడిషనల్ సీనియర్ జివిల్ జడ్జి గుబ్బ ప్రభాకర్ దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరికి ఆలయ ఛైర్మన్ ప్రహ్లాదరావు, ఈఓ సత్యచంద్రారెడ్డి, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం దేవాలయంలో అర్చనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఛైర్మన్ దేవాలయ చరిత్రను జడ్జి దంపతులకు వివరించారు. ద్వాపర యుగాంతమున స్వామివారు మల్దకల్‌లో అవతరించడం ఒకే శిలపై అనంతశయన స్వామి, లక్ష్మిదేవి, వరాహస్వామి, ఆంజనేయస్వామి ఆవిర్భావం పట్ల న్యాయమూర్తి ఆశ్చర్యచకితులయ్యారు. పేదల తిరుపతిగా భావిస్తూ ఎందరో భక్తులతో అలరారుతున్న మల్దకల్ శ్రీ తిమ్మప్పస్వామి దేవాలయ అభివృద్ధిలో తనవంతు సహాయ సహకారాలు ఉంటాయని న్యాయమూర్తి తెలిపారు. అనంతరం న్యాయమూర్తి దంపతులను శేషవస్త్రంతో సన్మానించి స్వామివారి ప్రసాదం, చరిత్ర పుస్తకాలను అందజేశారు.

## ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి..

### మోటార్ వాహనాల తనిఖీ అధికారి అవినాష్



హెల్మెంట్ పెట్టుకున్న వాహన
దారులకు పువ్వు ఇచ్చి అభినందిస్తున్న దృశ్యం





ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన
కల్పిస్తున్న మోటార్ వాహనాల తనిఖీ అధికారి అవినాష్

**వనపర్తి టౌన్,జనవరి 07 ప్రభాతవార్త:** వాహనదారులు ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని మోటార్ వాహనాల తనిఖీ అధికారి అవినాష్ నాయక్ అన్నారు. శనివారం స్థానిక ప్రతిభ హైస్కూల్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత నిబంధనలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు రోడ్డు నిబంధనలు పాటించాలని ఎవరు కూడా హెల్మెంట్ లేకుండా ద్విచక్ర వాహనాలను నడపకూడదని సూచించారు. వాహనదారులు ఖచ్చితంగా డ్రైవింగ్ లైసెన్సు వాహనానికి ఇన్సురెన్సు ఖచ్చితంగా ఉండాలని అన్నారు. లేనిపక్షంలో జరిమానా విధించడం జరుగుతుదుందని సూచించారు. అనంతరం వాహనంపై హెల్మెట్ ధరించి వచ్చిన వారికి పూలు ఇచ్చి అభినందించారు. కార్యక్రమంలో వనపర్తి సీఐ ప్రవీణ్ కుమార్, ఎస్సై శివకుమార్ పాఠశాల ప్రిన్సిపల్ ప్రకాష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## గట్టుకాడిపల్లి అంజనగిరి క్షేత్రానికి పెరుగుతున్న ఆదరణ..



భక్తులతో కిటకిటలాడుతున్న వెంకటేశ్వర స్వామి ఆలయం

**జల్లాఘణపురం,జనవరి 07 ప్రభాతవార్త:** మండల పరిధిలోని గట్టుకాడిపల్లి అంజనగిరి క్షేత్రానికి ప్రతా నెల 7వ తేదీన భక్తుల ఆదరణ పెగుతుంది. గట్టుకాడిపల్లి గ్రామంలో శ్రీ అలివేలు మంగ సమేత వెంకటేశ్వర స్వామి వారి దర్శనానికి ఏడుకొండల స్వామి ప్రతిరూపకంగా ప్రతి నెల 7వ తేదీన స్వామి వారి దర్శనానికి భక్తులు బారులు తీరి క్యూలలో నిల్చుంటున్నారుజ స్వామి వారికి అర్చనలు చేస్తూ భక్తి తన్మయత్వంతో భక్తులు పూజలు చేసి స్వామి వారి కృపకు పాత్రులవుతున్నారు. వెంకటేశ్వర స్వామి దర్శనం తిరుపతి శ్రీనివాసుడి దర్శనంగా భక్తులు పేర్కొంటున్నారు. గట్టుకాడిపల్లి ఆలయం దిదనదినాభివృద్ధి చెందుతుందని భక్తులు ఆకాక్షించారు. రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆలయ అభివృద్ధి కి కృషి చేయడం హర్షనీయమని అన్నారు. మంత్రి నిరంజన్ రెడ్డి వనపర్తి నియోజకవర్గానికి పోటీ చేసే సందర్భంలో నామినేషన్ వేసే రోజు స్వామి వారిని దర్శించుకుని నామినేషన్ పత్రాలకు పూజ చేసి విధానాన్ని గుర్తు చేసుకున్నారు. వెంకటేశ్వర స్వామిని కొలిచిన వారికి కొంగు బంగారంగా నిలుస్తున్నారని భక్తులు విశ్వసిస్తున్నారు. పురాతనమైన ఆలయం కావడంతో శిల్ప సంపత గోపురం భక్తులను ఆకర్షిస్తుంది భక్తులు ఆలయంలో పూజలు చేసి భక్తి తన్మయత్వంతో మునిగిపోతున్నారు. అనంతరం ఆలయ ప్రధాన పూజారులు భక్తులు తీర్థప్రసాదాలె అందజేస్తున్నారు. ఆలయానికి పెరుగఉతున్న ఆదరణ చూసి రాబోయే రోజుల్లో గట్టుకాడిపల్లి అంజనగిరి క్షేత్ర వెంకటేశ్వర స్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడుతుందని ఆకాంక్షించారు.

## గ్రామాలాభివృద్ధికి తోడ్పాటునందిస్తా...

### -ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి



గ్రామంలో పర్యటిస్తున్న ఐక్యత
ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

**వెల్దండ,జనవరి 07, ప్రభాతవార్త:**గ్రామాలాభివృద్ధికి తోడ్పాటునందిస్తానని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని చెర్కూర్ గ్రామాన్ని శనివారం ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి పర్యటించారు. గ్రామస్తులు రాఘవేందర్‌రెడ్డిని డప్పు మేళాలతో ఘన స్వాగతం పలికారు. గ్రామంలో నెలకొన్న సమస్య లను అడిగి తెలుసుకున్నారు. దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. గ్రామాలాభివృద్ధితో పాటు దేవాలయాలాభివృద్ధికి అన్ని విధాల సహ కరిస్తానన్నారు. అంతకు ముందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రామ యువకులు రాఘవేందర్‌రెడ్డిని గజమాలతో సన్మా నించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామచంద్రయ్య, నాయకులు గోపాల్‌నాయక్, భీమరాజు, లాలయ్య, రమేష్, మహేష్, బాద్‌షాతో పాటు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు తదితరులు ఉన్నారు.

## పార్టీ పటిష్టతకు ప్రతి ఒక్కరూ పని చేయాలి: దిలీపాచారి



మాట్లాడుతున్న రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దిలీపాచారి

**బిజినేపల్లి,జనవరి 07 ప్రభాతవార్త :** భారతీయ జనతా పార్టీ పటిష్టత కోసం బూత్‌స్థాయి నుంచే ప్రతి కార్యకర్త పని చేయాలని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నాగర్‌కర్నూల్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంఛార్జి నెడనూరి దిలీపాచారి కార్యకర్తలకు సూచించారు. మండలంలోని పాలెంలోని బాలాజీ ఫంక్షన్ హాల్‌లో బిజెపి పార్టీ జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా కార్యకర్తల వర్చు వల్ సమావేశాన్ని బూత్ లెవల్ కార్యకర్తలతో శనివారం సమావేశం నిర్వ హించి ఆయన మాట్లాడారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి పార్టీ అధికా రం సాధించడమే ధ్యేయంగా ప్రతి కార్యకర్త వాడవాడలా బూత్ స్థాయిలోనే ఓటర్లకు, ప్రజలకు కేంద్రంలోని బిజెపి పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలను వివరించి పార్టీ అభ్యున్నతికి కృషి చేయాలని సూచించారు. సాధా రణ ఎన్నికలు ఏడాది కాలంలో ఎప్పుడైనా రావచ్చని అందుకు కార్యకర్తలు సిద్దంగా ఉండి రాష్ట్రంలో బిజెపి అధికారం సాధించేందుకు ప్రతిఒక్కరు పని చేయాలని కోరారు. అనంతరం వర్చువల్ సమావేశంలో సరళ అనే యాప్‌ను నూతనంగా బిజెపి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఆవిష్కరించినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ అసెంబ్లీ ఇంఛార్జి, మాజీ మంత్రి, కొల్లి మాధవి, విజయభాస్కర్‌రెడ్డి, బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు భూషయ్య, జిల్లా నాయకులు సుబ్బారెడ్డి, నారాయణచారి, సుధాకర్‌రెడ్డి, కపిలవాయి శేఖర్, కావలి రాములు, మున్నూరు వెంకటరెడ్డి, అతినారపు తిరుపతయ్య, లక్ష్మీనారాయణ, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

## గద్వాల నియోజకవర్గం
## బూత్ కమిటీ సమ్మేళనం విజయవంతం..



**వనపర్తి టౌన్,జనవరి 07 ప్రభాతవార్త:** గద్వాల నియోజకవర్గం బూత్ కమిటీ మహాసమ్మేళనం కార్యక్రమంలో జాతీయ బీజేపీ అధ్యక్షులు నడ్డా వర్చువల్ మీటింగ్ లో జాతీయ బీజేపీ ఉపాధ్యక్షురాలు డి.కె.అరుణ, జిల్లా ఇన్ఛార్జీ హైదరాబాద్ కార్పోరేటర్ వెంకటరెడ్డి, జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి డి.కె.సిద్దారెడ్డి, గద్వాల అసెంబ్లీ ఇన్ఛార్జీ రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు బి.కృష్ణ ఈ కార్యక్రమంలో పాల్గొన్నా రు. కార్యక్రమం పెద్దఎత్తున విజయవంతమైనందుకు బూత్ కమి టీ పభ్యులకు శక్తి కేంద్ర ఇన్ఛార్జీలకు కృషి చేసిన బీజేపీ నాయకు లకు అందరికి రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు బి.కృష్ణ ధన్యవా దాలు తెలిపారు.

## ఎమ్మెల్యేకు నూతన సంవత్సర
## శుభాకాంక్షలు తెలిపిన గ్రంథాలయ చైర్మన్



**గద్వాల టౌన్,జనవరి 07 ప్రభాతవార్త :** గద్వాల జిల్లా కేంద్రం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే కృష్ణమో హన్‌రెడ్డిని జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబురామన్‌గౌడ్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి నోట్‌పుస్తకాలు ఇచ్చి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బిఎస్ కేశవ్, ఎంపిపి విజయ్, గ్రంథాలయ అధికారి రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఏడవ స్థాయిసంఘం సమావేశం



**గద్వాల టౌన్,జనవరి 07 ప్రభాతవార్త :** జోగులాంబ గద్వాల జిల్లా పరిషత్ కార్యాలయంలో జడ్పీ ఛైర్‌పర్సన్ సరిత తిరుపత య్య అధ్యక్షతన జరిగిన 7వస్థాయి సంఘం సమావేశంలో రోడ్లు, భవనాల నిర్మాణ పనులపై పలు అభివృద్ధి, సమస్యలపై జిల్లా అధికారులతో సమీక్షించారు. జడ్పీటిసి కాశపోగు రాజు, జడ్పీ సీఈఓ విజయనాయక్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## సమీకృత మార్కెట్ నిర్మాణ పనులకు శంకుస్థాపన



**కల్వకుర్తి, జనవరి 07, ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలోని వ్యవసా య మార్కెట్ యార్డ్‌లో చేపడుతున్న సమీకృత మార్కెట్ నిర్మాణ పను లకు శనివారం స్థానిక కౌన్సిలర్లు బాలునాయ క్, సూర్యప్రకాష్‌రావుల తో కలిసి మున్సిపల్ చై ర్మన్ ఎడ్మ సత్యం భూ మి పూజ చేసి టెంకా య కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ సమీకృత మార్కెట్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. కార్యక్రమంలో మున్సిప ల్ అసిస్టెంట్ ఇంజనీర్ శివకృష్ణ, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఘనంగా సీతారాముల కళ్యాణం



**ఇటిక్యాల,జనవరి 07 ప్రభాతవార్త :** మండల పరిధిలోని బీచుపల్లి పుణ్యక్షేత్రంలో గల కోదండ రామాలయంలో శనివారం స్వామివారి పునర్వసు జన్మ నక్షత్రం సందర్భంగా సీతారాముల కళ్యాణాన్ని అర్చకులు దత్తుస్వామి, వెంకటస్వామి ఆధ్వర్యంలో భక్తుల సమక్షంలో జరిపించారు. ఈ కళ్యాణోత్సవానికి దేవరకద్రకు చెందిన సాయిబాబా అనే భక్తుడు స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. కళ్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులకు ఆలయ కమిటి ఆధ్వర్యంలో ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు ఆలయ మేనేజర్ సురేంద్రరాజు తెలిపారు.

## వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు ప్రభుత్వం సిద్ధం: అలంపూర్ ఎమ్మెల్యే



**ఇటిక్యాల,జనవరి 07 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలోని వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి కెసిఆర్ సిద్దంగా ఉన్నారని అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహం అన్నారు. శనివారం అలంపూర్ మున్సిపాలిటీ కేంద్రంలో వాల్మీకి మహర్షి గుడికి రూ. 4లక్షలతో నిర్మించే ప్రహరీగోడ నిర్మాణానికి అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహం హాజరై భూమిపూజ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చడానికి ముఖ్యమంత్రి కెసిఆర్ సానుకూలంగా ఉన్నారని ఎమ్మెల్యే వివరించారు. అదేవిధంగా అలంపూర్ నియోజకవర్గంలోని వాల్మీకులకు తాలూకా భవనం కొరకు స్థలం ఇచ్చి నూతన భవనం కూడా ఏర్పాటు చేసే విధంగా కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ మనోరమ వెంకటేష్, కౌన్సిలర్లు, వాల్మికి నాయకులు రమేష్ నాయుడు, శేషన్న నాయకుడు, మద్దిలేటి నాయుడు, వాల్మీకి మండల అధ్యక్షుడు నారాయణ నాయుడు, ఉండవెల్లి మండల అధ్యక్షుడు బైరపురం రమణనాయుడు, అలంపూర్ మండల అధ్యక్షుడు బీచుపల్లి, ధనుంజయ్, నాయుడు, రమానాయుడు, మహేష్‌నాయుడు, చిన్న కృష్ణయ్య నాయుడు, చంద్రన్న, మహెందర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న ధరణి సమస్యలు వెంటనే పరిష్కరించాలి



**గద్వాల టౌన్,జనవరి 07 ప్రభాతవార్త :** పెండింగ్‌లో ఉన్న ధరణి సమస్యలు వెంటనే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ (ఎల్‌బి) అపూర్వ చౌహాన్ తహసిల్దార్‌లను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టరేట్ సమావేశం హాలులో ధరణి, పల్లె ప్రకృతి వనాలు తదితర అంశాలపై తహసిల్దార్‌లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ సంబంధిత ధరణి ద్వారా భూముల సమస్యలను పరిష్కరించేందుకు తహసిల్దార్‌లు కృషిచేసి మండలాల వారిగా పెండింగ్‌లో ఉన్న వాటిని సత్వరమే పరిష్కరించాలని అన్నారు. టిఎం 33, జిఎల్ఎం, సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. జిల్లాలోని మండలాలలో బృహత్ పల్లెప్రకృతి వనాల భూసేకరణ, వాటి గుర్తింపు పనులు త్వరగా పూర్తిచేసి నివేదికలు పంపాలని తహసిల్దార్‌లను ఆదేశించారు. సమావేశంలో సూపరింటెండెంట్ రాజు, అసిస్టెంట్ డిఆర్‌డి డిఎ నాగేంద్రం, అన్ని మండలాల తహసిల్దార్‌లు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ప్రారంభమైన బడిబయటి పిల్లల సర్వే...



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 07, ప్రభాతవార్త:** జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి బడి బయటి పిల్లల వివరాలను సేకరిస్తున్నామని డీఈఓ గోవిందరాజులు తెలిపారు. ప్రతి సంవత్సరం జనవరి నెలలో బడి బయటి పిల్లల సర్వే చేపడుతామన్నారు. ఇందులో భాగంగా ఈ నెల 6వ తేదీ నుంచి 18వ తేదీ వరక జిల్లాలో గల 57 స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో గల సీఆర్పీలు, కాంప్లెక్స్ హెచ్ఎంలు, ఎంఈఓల సహకారంతో వారి కాంప్లెక్స్ పరిధిలోని గ్రామాల్లో ఇంటింటి సర్వే చేసి 6 నుంచి 14 సంవత్సరాల వయస్సు గల బడి బయటి పిల్లల వివరాలను సేకరించి బడిలో చేర్పిస్తున్నామన్నారు. అదే విధంగా 15 నుంచి 19 సంవత్సరాల బడి బయటి పిల్లల వివరాలను సేకరించి వీరిని కళాశాలల్లో చేర్పించవలసి ఉంటుంది. బడి బయటి పిల్లల వివరాలను ప్రబంధు పోర్టల్లో ఈ నెల 19 నుంచి 25వరకు మండల స్థాయిలో నమోదు చేయాల్సి ఉంటుందన్నారు.

## తెలంగాణ సంక్షేమ పథకాలు దేశమంతా అమలు కావాలి..

**అడ్డాకుల జడ్పీటీసీ రాజశేఖర్ రెడ్డి, ఎంపీపీ నాగార్జున రెడ్డి**

**బీఆర్ఎస్ క్యాంలెండర్ ఆవిష్కరణ..**



**అడ్డాకుల,జనవరి 07 ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశం మొత్తం అమలు కావాలని అప్పుడే దేశంలోని బడుగు బలహీన వర్గాలు, రైతులు అభివృద్ధిలోకి వస్తారని కేసీఆర్ ముందుచూపుతోనే బీఆర్ఎస్ పార్టీని దేశ స్థాయికి తీసుకెళ్లారని అడ్డాకుల జడ్పీటీసీ రాజశేఖర్ రెడ్డి, ఎంపీపీ నాగార్జున రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని వివేకానంద విగ్రహం దగ్గర బీఆర్ఎస్ 2023 క్యాలెండర్ ను ఆయన నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రారంభించారు. బీఆర్ఎస్ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. దేవరకద్ర నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి పరుగులు పెడుతుందని వారు అన్నారు. కార్యక్రమంలో సింగిల్‌విండో అధ్యక్షులు జితేందర్ రెడ్డి, ఎంపిటీసీ రంగన్న గౌడ్, మండల టీఆర్ఎస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి, కోఆప్షన్ సభ్యులు ఖాజాగోరీ, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ బీజేపీ పోలింగ్ బూతు కమిటీ సభ్యుల సమ్మేళనం



**వనపర్తి టౌన్,జనవరి 07 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రంలోని శ్రీలక్ష్మీ కృష్ణ గార్డెన్ లో 119 నియోజకవర్గం బూత్ స్థాయి వార్చ్యువల్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా 78 నియోజకవర్గం నుండి 113, 115, 116, 125 బూతుకు సంబందించిన వారందరు అంబేద్కర్ చౌక్ నుండి బైక్ ర్యాలీగా శ్రీకృష్ణ గార్డెన్ లో నిర్వహించిన బూత్ అధ్యక్షుల సమావేశానికి పాల్గొనడం జరిగింది. బీజేపీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా మీడియా కాన్ఫిరెన్స్ లో పాల్గొనడం జరిగింది. శక్తి కేంద్రం ఇన్చార్జీ నందిమల్ల రవి ఆధ్వర్యంలో బూత్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి, మీడియా సెల్ కన్వీనర్, బీజేపీ కార్యకర్తలు అందరు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సమావేశంలో రాజేంద్రనగర్ అంసెబ్లీ పాలక్ బుక్క వేణుగోపాల్, వనపర్తి జిల్లా అధ్యక్షులు ఎద్దుల రాజవర్దన్ రెడ్డి, జిల్లా ప్రబారి బోసుపల్లి ప్రతాప్ తదితర బీజేపీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు. సభ అనంతరం శక్తి కేంద్రం ఇన్చార్జీ నందిమల్ల రవి ని శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగింది.

## పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో నేడు మండలస్థాయి క్రీడా పోటీలు



**అయిజ,జనవరి 07 ప్రభాతవార్త :** నేషనల్ యూత్‌డే స్వామి వివేకానంద జయంతి సందర్బంగా నేడు పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో మండల స్థాయి యూత్ క్రీడా పోటీలను నిర్వహించనున్నట్లు స్థానిక ఎస్సై నరేష్‌కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్బంగా మండల పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వాలీబాల్, రన్నింగ్, లాంగ్‌జంప్, క్రికెట్ క్రీడాపోటీలు నిర్వహిస్తున్నట్లు ఎస్సై తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు స్థానిక పోలీస్ స్టేషన్‌లో సంప్రదించి వివరాలు నమోదు చేయించుకోవాలని మండల యూత్ క్రీడాకారులకు సూచించారు.క్రీడాకారులు, క్రీడాభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ పోటీలను విజయవంతం చేయాలని ఎస్సై నరేష్‌కుమార్ తెలిపారు.

## వాలీబాల్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన ఎస్పై



**కెటిదొడ్డి,జనవరి 07 ప్రభాతవార్త :** మండల పరిధిలోని చింతలకుంట గ్రామంలో జనవరి 12న వివేకానంద జయంతి సందర్బంగా జోగులాంబ గద్వాల జిల్ల ఎస్పీ రంజన్ రతన్‌కుమార్ ఆదేశానుసారం శనివారం వాలీబాల్ టోర్నమెంట్ పోటీలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం యువత చదువుతో పాటు క్రీడా రంగంలో కూడా నైపుణ్యతను కలిగి ఉండాలని, క్రీడల వల్ల శారీరకంగా, మానసికంగా ధృఢత్వం లభిస్తుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పూర్వ వైభవం వచ్చే విధంగా వాలీబాల్ ఆడడం చాలా సంతోషకరమన్నారు. క్రీడాకారులు గెలుపోటములు సమానంగా స్వీకరించాలని కోరారు. కార్యక్రమంలో మండల ఎస్పై వి. వెంకటేష్, గ్రామ పెద్దలు, పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్‌ను గద్దెదించే వరకు బీజేపీ పోరాటం ఆగదు..

**రైతుబంధు పథకం పేరుతో కేసీఆర్ ప్రభుత్వం రైతులను నట్టేట ముంచేస్తుంది..**

**వనపర్తి బీజేపీ అసెంబ్లీ పాలక్ బుక్క వేణుగోపాల్.**



సమావేశంలో మాట్లాడుతున్న వనపర్తి అసెంబ్లీ పాలక్ బుక్క వేణుగోపాల్

**వనపర్తి టౌన్,జనవరి 07 ప్రభాతవార్త:** బీజేపీ అసెంబ్లీ పోలింగ్ బూత్ కమిటీ సభ్యుల సమ్మేళనం వనపర్తి జిల్లా కేంద్రంలోని లక్ష్మీ కృష్ణ గార్డెన్స్ లో నిర్వహించడం జరిగింది. బూతు కమిటీ సభ్యుల సమ్మేళనాన్ని ఉద్దేశించి బీజేపీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా, రాష్ట్ర అధ్యక్షులు ఎంపీ బండి సంజయ్ కుమార్ వర్చ్యువల్ గా ప్రసంగించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వనపర్తి అసెంబ్లీ పాలక్ బుక్కా వేణుగోపాల్ మాట్లాడుతూ రైతులకు ఏకకాలంలో రూ.లక్ష రుణమాఫీ చేస్తానని చేయకపోవడం వల్ల గత నాలుగేళ్లుగా వడ్డీ మీద వడ్డీ భారమవుతుందని, రైతుబంధు పథకం డబ్బులు రైతుల అకౌంట్లో పడగానే బ్యాంకర్లు వాటిని వడ్డీల కిందకి జమ చేసుకుంటున్నారని రైతు బంధు పేరుతో వడ్డీలేని రుణాలను ఎత్తివేసాడని, రైతులకు ట్రాక్టర్, కల్టివేర్లకు ఇచ్చే సబ్సిడీ బందు పెట్టాడని డ్రిప్ ఇరిగేషన్ వ్యవస్థను బందు పెట్టాడని, రాష్ట్ర రైతాంగానికి సరిపడా ఎరువులు ఉచితంగా సరఫరా చేస్తానని అన్నింటినీ బందు పెట్టి కేవలం రైతుబంధు పేరుతో రైతులను నట్టేట ముంచుతున్నాడని విమర్శించారు. తెలంగాణ వస్తే ఇంటికో ఉద్యోగం వస్తుందని ఎదురుచూసిన నిరుద్యోగులకు ఉద్యోగ ప్రకటనలు ప్రకటనలకే పరిమితం అయ్యాయని. ఉద్యోగ నోటిఫికేషన్ లు బందు పెట్టి నిరుద్యోగ యువతకు రూ.3016 భృతి ఇస్తానని నాలుగేళ్లయిన నేటికీ అమలు చేసిన పాపాన పోలేదని, వలస పాలకులను తరిమికొట్టిన విద్యార్థులు కేసీఆర్ ను కూడా బంగాళాఖాతంలో కలిపేందుకు సిద్దంగా ఉన్నారని పేర్కొన్నారు. గత పాలకులు కట్టించిన ప్రభుత్వ ఇండ్లు, బాత్రూం వలే ఉన్నాయని అల్లుడు ఇంటికి వస్తే పడుకోవడానికిఇ సరిపడా ఇల్లు లేక పేద ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ప్రతి పేద కుటుంబానికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టిస్తానని హామీ ఇచ్చి కేవలం గజ్వేల్, సిరిసిల్ల, సిద్దిపేట నియోజకవర్గాలకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు పరిమితం అయ్యాయని గడిచిన 8ఏళ్లలో లక్ష ఇండ్లు కట్టి అందులో ఇరువై వేల ఇళ్లు మాత్రమే లబ్దిదారులకు అందజేయడం జరిగిందని విమర్శించారు. గ్రామ పంచాయితీలకు రాష్ట్ర ప్రభుత్వం పైసా నిధులు విడుదల చేయడం లేదని నూతన గ్రామ పంచాయితీలకు భవనాలు లేవని అప్పులు చేసి పనులు చేసిన సర్పంచులకు బిల్లులు చెల్లించలేని దీనస్థితిలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సంఘం ద్వారా పంపించిన ఇధులను దొంగతనంగా దారి మళ్లించి సర్పంచులను ఆత్మహత్య చేసుకునే విధంగా ప్రేరేపిస్తున్నదని విమర్శించారు. కులాలు, మతాలు, వర్గాలకు అతీతంగా సబ్బండవర్ణాలు మెచ్చుకునే విధంగా అన్ని కులాలను కలిపి కేజీ టు పీజీ అమలు చేస్తానన్న హామీ హామీ గానే మిగిలిపోయిందని దుయ్యబట్టారు. ప్రధాన నరేంద్రమోదీ గడిచిన 28 నెలలుగా 80 లక్షల మంది ప్రజలకు ప్రతి నెల ఐదు కిలోల ఆహార ధాన్యాలను ఉచితంగా అందిస్తుంటే అందిస్తూ మరొకరు డిసెంబర్ 2023 వరకు ఆ పథకాన్ని పొడగించి పేదలకు ఆసరాగా నిలుస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం మాత్రం కేంద్రం ఇచించన 5కిలోలతోనే సరిపెడుతుందని ఇది రాష్ట్ర ప్రజలపై కేసీఆర్ కు ఉన్న ప్రేమ అని పేర్కొన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలను మోసం చేసి కేవలం కల్లిబొల్లి కబుర్లతో కాలం వెళ్లదీస్తున్న కేసీఆర్ దానికి తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ఎన్నికలు ఎప్పుడు వచ్చిన తెలంగాణ రాష్ట్రంలో గోల్కొండ కోటపై బీజేపీ జెండా ఎగరవేయడం ఖాయమని కల్వకుంట్ల కుటుంబం జైల్లో ఊచలు లెక్కబెట్టడం ఖాయమని దానికోసం క్షేత్రస్థాయిలో ప్రతి కార్యకర్త అవిశ్రాంత కృషి చేయాల్సిన అవసరం ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జీ బోసుపల్లి ప్రతాప్, ఓబీసీ మోర్చ రాష్ట్ర నాయకులు మున్నూరు రవీందర్, పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ జింకల కృష్ణయ్య, జిల్లా ప్రదాన కార్యదర్శులు డి.నారాయణ, మాధవ రెడ్డి, రామన్ గౌడ్, మహిళా మోర్చ రాష్ట్ర కార్యదర్శి జ్యోతి రమణ, సెన్సార్ బోర్డు మెంబర్ బండారు కుమారస్వామి ఉపాధ్యక్షులు సుమిత్రమ్మ, ఆర్.వెంకటేశ్వర్ రెడ్డి, గౌని హేమారెడ్డి, విష్ణువర్దన్ రెడ్డి, జిల్లా కార్యదర్శి చిత్తారి ప్రభాకర్ చెన్నై చెన్నయ్య, శివారెడ్డి, జిల్లా అధికార ప్రతినిధులు పెద్దిరాజు, సంతోష్ యాదవ్, మనివర్దన్, బుచ్చిబాబు, బచ్చు రాము, యువమోర్చ నాయకులు కదిరె మధు, మోర్చల జిల్లా అధ్యక్షులు కల్పన, అనుజ్ఞ రెడ్డి, రాఘవేందర్ గౌడ్, గోపి నాయక్, ఎండి కరీం, పట్టణ అధ్యక్షులు బోయల రాము, కౌన్సిలర్ బి.రమాదేవి ప్రధాన కార్యదర్శులు సూగూరు రాము, మామిళ్లపల్లి రాయన్న, ఐటీసీ జిల్లా కన్వీనర్ విజయ్‌సారగ్, యువ మోర్చ జిల్లా ప్రదాన కార్యదర్శి రాజశేఖర్ గౌడ్, అరవింద్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## అల్వాలలో పెద్దమ్మ గుడి నిర్మాణానికి రూ.5లక్షలు మంజూరు..

**మంత్రి తల్లి సింగిరెడ్డి తారకమ్మ జ్ఞాపకార్థంగా గుడి నిర్మాణానికి సొంతంగా రూ.50వేలు..**

**మంత్రి నిరంజన్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపిన అల్వాల గ్రామస్తులు..**



పెద్దమ్మ గుడి నిర్మానాన్ని పరిశీలిస్తున్న సర్పంచ్, బీఆర్ఎస్ నాయకులు

**పెద్దమందడి,జనవరి 07 ప్రభాతవార్త:** మండల పరిధిలోని అల్వాల గ్రామంలో నిర్మిస్తున్న పెద్దమ్మ గుడి, కామన్‌హాల్ నిర్మాణానికి ఎసీడీఎఫ్ నిధుల నుండి రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి రూ.5లక్షలు మంజూరు చేయించారని అలాగే గుడి నిర్మాణం ప్రారంభోత్సవానికి వచ్చిన మంత్రి నిరంజన్ రెడ్డి గుడికి సహాయం చేయాలని కోరగా తన తల్లి సింగిరెడ్డి తారకమ్మ పేరుమీద మరో రూ.50వేలు సొంతంగా అందించారని గ్రామ సర్పంచ్ కుప్పిరెడ్డి సువర్ణ జగన్మోహన్ రెడ్డి తెలిపారు. గ్రామ అభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్న మంత్రి కి అల్వాల గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి సహకారంతో గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని వారు పేర్కొన్నారు. రూ.40లక్షలతో గుడి నిర్మాణం అత్యంత సుందరంగా నాణ్యతతో నిర్మించడం జరుగుతుందని విగ్రహప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం ఫిబ్రవరి నెలలో నిర్వహించనున్నట్లు సర్పంచ్ తెలిపారు. మంత్రికి ధన్యవాదాలు తెలిపిన వారిలో బీఆర్ఎస్ నాయకులు కె.లక్ష్మీకాంత్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, ఎం.వెంకట్ రెడ్డి, గోవర్దన్ రెడ్డి, బాల్‌రెడ్డి, రవీందర్ రెడ్డి, సిన్ని గారి మణ్యం తదితరులు ఉన్నారు.

## రూ.31వేల ఆర్థిక సహాయం అందజేసిన ఆర్‌టీఐ సొసైటీ సభ్యులు..



బాదితులకు రూ.31వేలు నగదును అందిస్తున్న ఆర్‌టీఐ సొసైటీ సభ్యులు

**కొత్తకోట,జనవరి 07 ప్రభాతవార్త:** గత రెండు నెలల క్రితం ప్రైవేట్ రుణ యాప్ వేదింపులకు బలైన యువకుడు వనపర్తి జిల్లా కొత్తకోట మండలానికి చెందిన దాసరి శేఖర్ ప్రైవేట్ రుణ యాప్ లో రూ.2200 అప్పుగా తీసుకోని చెల్లించిన కూడా వారు అసలుకు అదనపు వడ్డీలు కలిపి రూ.30వేలు చెల్లించాడు. అయిన వదలని వారు తనకు ఫోన్ కాంటాక్ట్‌లో ఉన్న వారందరికి సదరు వ్యక్తి గురించి చెడుగా మెసేజ్ లు పెడుతూ అతని ఫోటోలను మార్ఫింగ్ చేసి అశ్లీల ఫోటోలుగా మార్చి తనకు కాంటాక్ట్ లో ఉన్న వారికి పంపుతూ వేధించడంతో అవమాన భారంగా భావించిన శేఖర్ ఆత్మహత్య చేసుకున్నాడు. శేఖర్ కు 4,6 సంవత్సరాల వయస్సు కలిగిన ఆడపిల్లలు ఉన్నారు. వారికి సమాచార హక్కు రక్షణ చట్టం ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా బృందం వెళ్లి రూ.31వేలు శేఖర్ భార్యకు, పిల్లలకు అందజేశారు. కార్యక్రమంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఇన్చార్జ్ మొగిలి శేఖర్, వనపర్తి జిల్లా అధ్యక్షులు సాయిబాబ, నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షులు కృష్ణ ప్రసాద్, మహబూబ్‌నగర్ జిల్లా ఉపాధ్యక్షులు బాలరాజు, వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి, వనపర్తి జిల్లా ట్రెజర్ బాలముకుందం, రంజిత్, వనపర్తి జిల్లా పొలిటికల్ కన్వీనర్ చందు, కొత్తకోట మండల ప్రెసిడెంట్ దాసరి శివ, ఇన్చార్జీ సర్వేశ్వర చారి, కొత్తకోట మండల వైస్ ప్రెసిడెంట్ సంద సాయికుమార్, వివిధ జిల్లాల ఆర్‌టీఐ సొసైటీ కార్యకర్తలు, భరత్, యాదగిరి పాల్గొని ఏ ఆపద వచ్చిన పేదప్రజలకు ఆర్‌టీఐ సొసైటీ ముందుంటుందని తెలిపారు.

## నంది వడ్డెమాన్ గ్రామంలోని శనీశ్వరస్వామికి భక్తి శ్రద్ధలతో పూజలు



నంది వడ్డెమాన్‌లోని శనీశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న భక్తులు

**బిజినేపల్లి,జనవరి 07 ప్రభాతవార్త :** నాగర్‌కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండల పరిధిలోని నంది వడ్డెమాన్ గ్రామంలోని శ్రీసార్థా సప్తజేష్ట మాత సమేత శనేశ్వరస్వామికి శనివారం వివిధ జిల్లాల, ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు స్వామిని దర్శించుకుని, భక్తి శ్రద్దలతో తిల, తైలాభిషేక పూజలు నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు డా. గవ్వమఠం విశ్వనాథశాస్త్రి తెలిపారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ శనేశ్వరస్వామికి శని గ్రహదోష నివారణకు శనివారం పూజించడం దర్శించుకోవడం శనేశ్వర స్వామికి ప్రత్యేక అభిషేకాలు, అష్టోత్తర పూజలు చేసి గ్రహదోష ఉపశమనం పొందుతున్నట్లు తెలిపారు. అయ్యప్ప దీక్ష స్వాములు, భక్తులు, ఆలయ ఆవరణలో గల బ్రహ్మసూత్రం గల పరమశివునికి ప్రత్యేక పూజ ద్రవ్యాలతో రుద్రాభిషేకాలు, అర్చనలు చేశారు. అనంతరం స్వామివార్లకు నివేదించిన ప్రత్యేక నైవేద్యాలను, తీర్థ ప్రసాదాలను భక్తులకు వితరణ చేశారు. కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ గోపాలరావు, గ్రామ సర్పంచ్ వంగ సుదర్శన్‌గౌడ్, కమిటి సభ్యులు ప్రభాకరచారి, పుల్లయ్య, జగత్ చంద్రయ్య, వీరశేఖరాచారి, ఆలయ సహాయ అర్చకులు గవ్వమఠం శాంతికుమార్, ఉమ్మయ్య, జయంత్, సిబ్బంది గోపాల్‌రెడ్డి, భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఆంగ్ల భాషపై నైపుణ్యాన్ని పెంచుకోవాలి..

**కొత్తకోట,జనవరి 07 ప్రభాతవార్త:** విద్యార్థులు ఆంగ్ల భాషపై నైపుణ్యాన్ని పెంచుకోవాలని ఎంఈఓ కృష్ణయ్య అన్నారు. శనివారం ఎమ్మార్సీ భవనం నందు సెల్ఫ్ విజ్డేర్ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంగ్ల భాష అభివృద్ధి కోసం వాటిపై పట్టు సాధించాలని దాని ద్వారా ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. ఇలాంటి పోటీలను నిర్వహిస్తున్న ఎల్టా ఉపాధ్యాయ సంఘాన్ని అభినందించారు. పోటీల్లో సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల కొత్తకోట కు చెందిన శాలిని మొదటి బహుమతి జడ్పీహెచ్ఎస్ మిరాన్‌పల్లి విద్యార్థిని క్రీస్తుమనికి రెండవ బహుమతి, సెల్ఫ్ విజ్డేర్ లో కొత్తకోట బాలికల పాఠశాలలకు చెందిన దీపికకు ప్రథమ బహుమతి, సాంఘీక సంక్షేమ బాలికల పాఠశాల విద్యార్థి సుష్మ కు రెండవ బహుమతి అందజేశారు. కార్యక్రమంలో ప్రదానోపాధ్యాయులు మంజులత, ప్రవీణ్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# గుండాల దౌర్జన్యం దోపిడి రాజ్యం..!

**మొదటిపేజీ తరువాయి భాగం...**



కాంగ్రెస్ నాయకులపై దాడి చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు



బిఆర్ఎస్ విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు నాగం జనార్ధన్‌రెడ్డి

అవినీతికి తావులేకుండా అమలు చేయాలని డిమాండ్ చేశారు. అంతకు ముందు మార్కండేయ లిఫ్ట్ ఇరిగేషన్ నిర్మాణ స్థలంలో పరిశీలనకు వెళ్లిన నాగం జనార్ధన్‌రెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులను, మండల బిఆర్ఎస్ నాయకులు అడ్డుకున్నారు. ఇరు వర్గాల మధ్య మాట మాట పెరిగి భౌతిక దాడులకు దిగా రు. దీంతో పోలీసులు కలగజేసుకుని గొడవ పెద్దది కాకుండా ఇరు వర్గాలను శాంతింపజేసి గొడవను నిలువరించారు. ప్రజాస్వామ్య బద్దంగా ప్రతిపక్ష పార్టీ నాయకులుగా బాధ్యతతో ప్రాజెక్టు పనులను పరిశీలించేందుకు వస్తే అధికార పార్టీ నాయకులైన కృష్ణారెడ్డి, తిరుపతిరెడ్డి, వైస్ ఎంపిపి చిన్నారెడ్డిలు వాల్యానాయక్ అనే గిరిజన దళితుడిపై భౌతిక దాడికి పాల్పడడం హేయనీయమైన చర్యని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని ఆయన అన్నారు. వాల్యానాయక్‌పై దాడి చేసిన బిఆర్ఎస్ నాయకులపై కఠిన చర్యలు తీసుకోవాల ని పోలీసులను డిమాండ్ చేశారు. ఆయన వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కూచుకుళ్ల సుహాసన్‌రెడ్డి, బిజినేపల్లి ఉపసర్పంచ్ మిద్దెరాములు, సల్కర్‌పేట ఎంపిటిసి ఆంజనేయులు, ఐఎన్‌టియుసి రాష్ట్ర కార్యదర్శి బంగారి పర్వతాలు, వేణుగోపాల్, మ్యాదరి సత్యం,శ్రీశైలం, హరీశ్వర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## వీధి దీపాలకు నిధుల మంజూరు కోసం ఎంపీ రాములుని కలిసిన సర్పంచ్..



**పెబ్బేరు,జనవరి 07 ప్రభాతవార్త:** సోలార్ వీధి దీపాలకు నిధులు మంజూరు కోసం నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు పి.రాములు ను కలిసినట్లు కొత్త సూగూరు గ్రామ సర్పంచ్ జూదం వెంకటేష్ తెలిపారు. శుక్రవారం హైదరాబాద్ లోని ఎంపీ పోతుగంట్ల రాములు నివాసంలో మార్యదపూర్వకంగా కలిసి గ్రామంలో సోలార్ వీధి దీపాలు హైమస్ లైట్స్ తమరి నిధుల ద్వారా మంజూరు చేసి గ్రామ అభివృద్ధి కి సహకారం అందించాలరి కోరారు. అనంతరం శాలువాతో సన్మానించి వినతిపత్రం అందించినట్లు తెలిపారు. ఎంపీ రాములు గ్రామ సమస్యలు అడిగి తెలుసుకొని సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కోఆప్షన్ మెంబర్ డి.రవి పాల్గొన్నారు.

## డీఎస్పీకి వినతి పత్రం అందజేసిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ జిల్లా నాయకులు



**గద్వాల టౌన్,జనవరి 07 ప్రభాతవార్త :** గద్వాల జిల్లా రాజోలి మండల కేంద్రంలో శుక్రవారం ఇద్దరు జర్నలిస్టులపై ఇసుక మఫియా అక్రమార్కులు దాడి చేసినందుకుగాను వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డీఎస్పీకి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ నాయకులు వినతి పత్రం అందజేశారు. జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ జిల్లాలో జర్నలిస్టుపై దాడి చేస్తే ఎంతటి వారైనా సహించేది లేదని వారు మండిపడ్డారు. సానుకూలంగా స్పందించిన డీఎస్పీ ఈ దాడికి పాల్పడిన వారిని వెంటనే అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## లద్దె పురుగు నివారణకు చర్యలు చేపట్టాలి..

**వ్యవసాయాధికారి నాగార్జునరెడ్డి**



**లింగాల,జనవరి 07 ప్రభాతవార్త :** వేరుశనగ పంటలకు లద్దెపురుగు ఆశించి నష్టపరుస్తాయని రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని మండల వ్యవసాయాధికారి నాగార్జునరెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని శాయిన్‌పేట గ్రామంలో సాగు చేసిన వేరుశనగ పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి నాగార్జునరెడ్డి మాట్లాడుతూ మండలంలోని 9850 ఎకరాల్లో వేరుశనగ పంటలను సాగు చేశారని తెలిపారు. వేరుశనగ పంటపూత దశలో నుంచి ఊడలు దిగి కాయలు ఏర్పడే దశలో ఉన్నాయని తెలిపారు.యాసంగిలో వరి పంటలకు బదులుగా ఆరుతడి పంటలైన మినుములు, పెసర్లు, పెబ్బర్లు, నువ్వుల పంటల వైపు మొగ్గ చూపాలన్నారు. ఆయన వెంట రైతులు ఉన్నారు.

## యువత వివేకానందను ఆదర్శంగా తీసుకోవాలి..

**జడ్పీ వైస్ చైర్మెన్ వామన్ గౌడ్**



**కొత్తకోట,జనవరి 07 ప్రభాతవార్త:** యువత స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకోవాలని జడ్పీవైస్ చైర్మెన్ వామన్ గౌడ్ అన్నారు. శనివారం పట్టణంలోని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 2కె రన్ ను సీఐ శ్రీనివాస్ రెడ్డి, ఎస్ఐ నాగశేఖర్ రెడ్డి లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత సమాజ శ్రేయస్సు కోసం పాటు పడాలని చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృసి చేయాలని అన్నారు. ఐక్యమత్యాన్ని, సామర్థ్యాన్ని నింపడం కోసం ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం పోలీస్ శాఖను ఆయన అభినందించారు. పెద్దఎత్తున వివిధ రాజకీయ పార్టీల నాయకులు, యువకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గెలుపోటములు సహజం...

**డిసిసి అధ్యక్షుడు జి.మధుసూదన్‌రెడ్డి**

**క్రికెట్ టోర్నీ విజేతలకు బహుమతులు పంపిణీ**

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, జనవరి 07 ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ అసెంబ్లీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జె. చంద్రశేఖర్ ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ గ్రౌండ్‌లో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ముఖ్య అతిథిగా మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జి. మధుసూదన్‌రెడ్డి పాల్గొని టోర్నమెంట్ వీక్షించి అనంతరం విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. అనంతరం జిఎంఆర్ మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, వాటిని సమానంగా స్వీకరించాలని కోరారు. యువతలోదాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ఇలాంటి టోర్నమెంట్ ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా టోర్నీ నిర్వాహకులను అభినందించారు. మొదటి బహుమతిని ఎన్ఎస్‌యుఐ టీం, రెండవ బహుమతిని హన్వాడ యూత్ కాంగ్రెస్ టీం సాధించారు. కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వసంత రాఘవేందర్‌రాజు, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రి, మండల అధ్యక్షులు నర్సింహారెడ్డి, వెంకటయ్య, ఫయాజ్‌లు పాల్గొని పలువురికి బహుమతులు పంపిణీ చేశారు.





విజేతలకు బహుమతులు అందజేస్తున్న జిఎంఆర్

## విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు అవసరం..

**స్థానిక ఎస్ఐ శివనాగేశ్వర్ నాయుడు**

**అమరచింత,జనవరి 07 ప్రభాతవార్త:** విద్యార్థుల కు చదువుతో పాటు మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో దోహదపడుతాయని స్థానిక ఎస్ఐ శివనాగేశ్వర్ నాయుడు అన్నారు. శనివారం జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా వనపర్తి జిల్లా ఎస్పీ అపూర్వరావు ఆదేశాల మేరకు అమరచింత లో జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో కబడ్డీ, వాలీబాల్ క్రీడలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా విద్యార్థులు, యువకులు స్వామి వివేకానంద ను ఆదర్శంగా తీసుకొని దేశ సేవ కోసం అంకితం కావాలని ఆయన విద్యార్థులను , యువకులను కోరారు. అలాగే విద్యార్థులు బాగా చదివి తల్లిదండ్రులకు, పుట్టిన ఊరికి మంచి పేరు తీసుకురావాలని ఆయన విద్యార్థులను కోరారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జర్నలిస్టుల ముఖ్యుల సమావేశం...

**వనపర్తి టౌన్,జనవరి 07 ప్రభాతవార్త:** టీయూడబ్ల్యూజే(ఐజేయు) జర్నలిస్టు యూనియన్ ముఖ్యుల సమావేశం జనవరి 10వ తేదీ ఉదయం 10గంటలకు వనపర్తి జిల్లా పరిషత్ హాల్లో యూనియన్ వనపర్తి పట్టణ అధ్యక్షుడు బి.లక్ష్మణ్ అధ్యక్షతన జరుగనున్నట్లు వనపర్తి పట్టణ ప్రధాన కార్యదర్శి ద్వారపోగు మణ్యం తెలిపారు. జర్నలిస్టుల ముఖ్య సమావేశానికి జిల్లా అధ్యక్షుడు గుండ్రాతి మధుగౌడ్ ముఖ్య అతిథిగా రానున్నారని ఆయన తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి మధవరావు, జాతీయ కౌన్సిల్ సభ్యులు నోముల రవీందర్ రెడ్డి, కొంతం ప్రశాంత్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బొలమోని రమేష్, ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు కొండన్న యాదవ్, సీనియర్ పాత్రికేయులు మల్యాల బాలస్వామి, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు నవీన్ గౌడ్, ప్రధాన కార్యదర్శి శివకుమార్, సీనియర్ పాత్రికేయులు పొలిశెట్టి బాలకృష్ణ, కపార్థ రెడ్డి, ఊశన్న, శ్రీనివాస రావు, కృష్ణయ్య, బాషపాగ రాజు, పికిలి రాము, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి వివిధ పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా స్టాఫర్లు పాల్గొంటున్నట్లు ఆయన సూచించారు. వనపర్తి పట్టణం, వనపర్తి మండలంలని ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ఫోటో జర్నలిస్టులందరు సకాలానికి హాజరై విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## శ్రీవారి సేవలో గణపురం యువత..

**జల్లాఘణపురం,జనవరి07ప్రభాతవార్త:** కలియుగ దైవం తిరుమల వెంకటేశ్వర స్వామి సన్నిధానం లో జల్లా ఘణపురం గ్రామానికి చెందిన 11మంది యువకులు టీం లీడర్ సంతోష్ కుమార్ ఆధ్వ ర్యంలో భక్తులకు సేవలు అందిస్తూ వారం రోజుల పాటు శ్రీవారి సేవలో కొనసాగుతున్నారు. తిరు మల వెంకటేశ్వర స్వామి సన్నిధానంలో ప్రధాన ద్వారం వద్ద బంగారు వాకిలి సమీపంలో సేవలం దించడంతో పాటు వెంగమాంబ ఆలయంలో అన్నదానం, వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో భక్తులకు రూములు కేటాయించే సీఆర్ఓ అధికారి కార్యా లయంలో సేవలు, స్వామి వారి ప్రసాదాలలో వినియోగించే బాదం పప్పు సేకరణలలో సేవలం దిస్తూ పలువురిచే ప్రశంసలు అందుకుంటున్నారు. ఈ సందర్భంగా శ్రీవారి సేవకులు మాట్లా డుతూ వారం రోజుల పాటు తిరుమల సన్నిధానంలో భక్తులకు సేవలు అందించడం మహానం దంగా ఉందని అన్నారు. స్వామి వారికి సేవలందించడం పూర్వజన్మ సుకృతంగా భావించారు. శ్రీవారి సేవలో సంతోష్ కుమార్, శ్రీనివాసులు, శాంత కుమార్, నాగేష్, అనిల్, ఆంజనేయులు, హనుమంతు, రవి, బీచుపల్లి, శేఖర్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడిపై దాడి హేయమైన చర్య..

**బీటీఏ బహుజన టీచర్స్ అసోసియేషన్...**

**వనపర్తి టౌన్,జనవరి 07 ప్రభాతవార్త:** నిజామాబాద్ జిల్లాలోని కోటగిరి మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో డ్యూటీ చేస్తున్న గవర్నమెంట్ తెలుగు ఉపాధ్యాయులు ఎం.మల్లికార్జున్ పై అదే గ్రామానికి చెందిన ఆకతాయి మూకులకు ఆగస్టు నెలలో గణేష్ విగ్రహానికి విరాళం ఇవ్వలేదని కుట్ర పెట్టుకొని అతడు నాస్తికుడు పిల్లలకు దేవుడు లేని పాఠం చెప్పడమే కాకుండా విద్యార్థులకు తప్పుడు చరిత్ర చెప్తున్నాడంటూ అభియోగాలు మోపి ఈనెల 2వ తేదీన సోమవారం హెచ్ఎం అనుమతి లేకుండా పాఠశాలలోకి ప్రవేశించి అతని సమక్షంలోనే విధి నిర్వహణలో ఉన్న మల్లికార్జున్ అనే ఉపాధ్యాయుడిని పాఠశాల నుండి బయటకు గుంజి దాడి చేస్తూ అవమానించడం ఒక హేయమైన చర్య, అవమానీయం, అక్షేపనీయం అని ఆ దాడిలో పాల్గొన్న వారందరిని వెంటనే అరెస్టు చేసి వారిపై చట్టపరమన కఠిన చర్యలు తీసుకోవాలని బీటీఎ(బహుజన టీచర్స్ అసోసియేషన్) వనపర్తి జిల్లా శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీటీఎ వనపర్తి జిల్లా గౌరవ సలహాదారులు, అధ్యక్షులు బాలస్వామి, చెన్నకేశవులు, ఎస్.వెంకటస్వామి, ప్రధాన కార్యదర్శి నిరంజన్ మౌర్య, కోశాధికారి విజయ్ కుమార్ బాబు, కార్యవర్గం జి.కురుమయ్య, అరుణ్ కుమార్, వెంకటకృష్ణ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయితీ రికార్డుల పరిశీలన..

**జల్లాఘణపురం,జనవరి 07 ప్రభాతవార్త:** మం డల పరిధిలోని సురాయిపల్లి గ్రామ పంచాయితీ కార్యాలయంలో శనివారం రికార్డులను ఎంపీడీఓ విజయ్ కుమార్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయితీలో రికా ర్డుల నిర్వహణ సక్రమంగా చేయాలని అన్నారు. గ్రామపంచాయితీలో ఆదాయ ఖర్చు వివరాలు ఖచ్చితంగా రాయాలని అన్నారు. గ్రామంలోని న ర్సరీని పరిశీలించి విత్తనాలు మొలకెత్తిన బ్యాగు ల్లో విత్తనాలు నాటాలని వన సేవకులకు సూచించారు. గ్రామస్తుల ఆకాంక్షల మేరకు మొక్కలను పెంచాలన్నారు.నర్స రీల నిర్వహణలో అశ్రద్ధ వహించరాదని తెలిపారు.అనంతరం వైకుంఠధామం, డంపింగ్‌యార్డు గ్రామంలోని అభివృద్ధి పనులను తనిఖీ చేశారు. గ్రామంలో శానిటేషన్ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపడేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ బాలస్వామి, పంచాయితీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఈడీ లైట్లకు రూ.1లక్ష కేటాయింపు..

**ఎమ్మెల్యే,కలెక్టర్ షేక్,జడ్పీటీసీ సహకారం మరువలేనిది..**

**కృతజ్ఞతలు తెలిపిన శంకరమ్మపేట గ్రామస్తులు...**

**మదనాపురం,జనవరి 07 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష నిధుల నుండి రూ.1లక్ష కేటాయింపజేసి గ్రామ అభివృద్ధికి బాట లు వేస్తున్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి సహ కారం మరువలేనిదని మదనాపురం మండలంలో ని శంకరమ్మపేట గ్రామస్తులు సర్పంచ్ పద్మమ్మ, ఉసర్పంచ్ డబ్బ కృష్ణయ్య ఆధ్వర్యంలో పేర్కొన్నారు. గ్రామంలో ఎల్ఈడీ లైట్లను ఏర్పాటు చేయ దానికి కలెక్టర్ మంజూరు చేసిన లక్ష రూపాయల ప్రొసిడింగ్ ను శనివారం జడ్పీటీసీ కృష్ణయ్య యాదవ్ మండల ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి గ్రామస్తులకు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడారు. మండలంలోని గ్రామాల అభివృద్ధి అంశాలపై స్థానిక ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి కి, జడ్పీటీసీ కృష్ణయ్య యాదవ్ ఎప్పటికప్పుడు చర్చిస్తూ గ్రామస్తుల కళలను సాకారం చేస్తున్నారని వెల్లడించారు. గ్రామానికి నిధులు కేటాయించి అభివృద్ధిలో ముందుకు నడుపుతున్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి కతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మెన్ శ్రావణ్ కుమార్ రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు చాంద్ పాష, సర్పంచులు రామ్ నారాయణ, కురుమూర్తి, బీఆర్ఎస్ నాయకులు ప్రవీణ్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు రాజ్ కుమార్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మనోజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు, చిన్న పిల్లలకు రక్షణ ఏది..?

**జిల్లా మహిళా మోర్చ అధ్యక్షురాలు వారణాసి కల్పన**

**వనపర్తి టౌన్,జనవరి 07 ప్రభాతవార్త:** వనపర్తి పట్టణంలోని శ్రీలక్ష్మీ కృష్ణ గార్డెన్ లో బూత్ కమిటీ మహా సమ్మేళనం జరిగింది. వర్చ్యువల్ సమావేశాన్ని ఉద్దేశిస్తూ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ప్రసంగించడం జరిగింది. ముఖ్య అతిథిగా వనపర్తి పాలక్ గా నియమితులైన వేణుగోపాల్, ఇన్చార్జీ బోసుపల్లి ప్రతాప్ పాల్గొన్నారు. సమావేశానికి సంబందించి రిజిస్ట్రేషన్ బాద్యతలను మహిళా మోర్చ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని ఈ బాద్యతలను యువమోర్చ సహకారంతో దిగ్విజయంగా పూర్తి చేయడం జరిగిందని అధ్యక్షురాలు వారణాసి కల్పన తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా దళితుడిని చేస్తానని అధికారంలోకి వచ్చాక దళిత బిడ్డలకు పాలనా అనుభవం లేదని వారిని పక్కనపెట్టి అధికారంలోకి వచ్చిన కేసీఆర్ ప్రతీ దళిత కుటుంబానికి 3ఎకరాల సాగుభూమి ఇస్తానని మాటీ ఇచ్చి హామీ ని తుంగలో తొక్కారని హుజురాబాద్ నియోజకవర్గంలో దళితుల ఓట్లు టీఆర్ఎస్ పార్టీ కి పడవని గ్రహించిన కేసీఆర్ ప్రతి కుటుంబానికి రూ.10లక్షల దళిత బంధు పథకాన్ని ప్రారంభించి ఎన్నికల అనంతరం ఆ పథకాన్ని మూలకు పడేశారని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వంలో మహిళలకు, చిన్నపిల్లలకు రక్షణ కరువైందని రాష్ట్రంలో మద్యం ఏరులైపారుతుందని ఆమె మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రదర్శి జ్యోతి రమణ, కౌన్సిలర్ రమాదేవి, ఉపాధ్యక్షులు సుమిత్రమ్మ, పద్మమ్మ, మహిళా మోర్చ ప్రధాన కార్యదర్శి అశ్విని రాధ, కార్యదర్శులు ఈదమ్మ, సూగూరు లక్ష్మీ, సరోజ, జ్యోతి, యువ మోర్చ నాయకులు రాజు, అరవింద్, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు. వనపర్తి పట్టణానికి చెందిన కుమారి జ్యోతి, ఘణపూర్ మండలానికి చెందిన కొంతమంది మహిళలు, మహిళా మోర్చలో చేరడం జరిగింది.

# సీఎం సహాయ నిధి పేదల పాలిట వరం...

**-ఎంపీ పోతుగంటి రాములు**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 07, ప్రభాతవార్త:** పేద ప్రజలు అనారోగ్యంతో బాధపడుతూ మెరుగైన వైద్యం కోసం అధునాతనమైన వసతులతో కూడిన కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజల పాలిటవరమని ఎంపీ పోతుగంటి రాములు అన్నారు. వంగూరు మండలం కోనేటిపూర్ గ్రామానికి చెందిన ఎన్.చంద్రయ్యకు మంజూరైన రూ.20వేలు, గుండ్లపల్లి మండలం ఎర్రగుంటపాలెం గ్రామానికి చెందిన పెద్ద మహేష్‌కు మంజూరైన రూ.60వేలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు ఎంపీ పోతుగంటి రాములు తన క్యాంప్ కార్యాలయంలో అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరప్రధాయినిగా నిలుస్తోందన్నారు. ప్రమాదాల్లో గాయపడ్డవారు, అనారోగ్యాలతో బాధపడుతున్న వారు కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్సలు చేయించుకొని ఆర్థిక సహాయం కోసం సీఎం రిలీఫ్ ఫండ్‌కు ధరఖాస్తు చేసుకునే అవకాశాన్ని సీఎం కల్పించారన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ వల్ల ఎంతో మంది నిరుపేదలు లబ్ధి పొందారని, నిరుపేదలు ఎంతో ధైర్యంగా కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్సలు చేయించుకొని ప్రాణాలతో జీవిస్తున్నారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో పలువురు నాయకులు తదితరులు ఉన్నారు.



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేస్తున్న ఎంపీ రాములు

## నూతన ట్రాక్టర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

**కెటిదొడ్డి,జనవరి 07 ప్రభాతవార్త :** గద్వాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కెటిదొడ్డి మండల పరిధిలోని మల్లాపురం గ్రామానికి చెందిన భారాసా పార్టీ యువ నాయకులు రవి నూతన ట్రాక్టర్‌ను ప్రారంభించి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహ‌న్‌రెడ్డి చేతుల మీదుగా తాళం అందజేయడం జరిగింది. కార్యక్రమంలో ఎంపిటిసి తిమ్మప్ప, భారాసా పార్టీ నాయకులు శ్రీరాములు, నర్సింహులు, జగదీశ్వర్‌రెడ్డి, చక్రధర్‌రెడ్డి, మోనేష్, మారోజు, జాంపల్లి భరత్, తిమ్మప్ప, నాయకులు, కార్యకర్తలు, యూత్‌సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## కరాటే పోటీల్లో గెలుపొందిన వారికి మెడల్స్, సర్టిఫికెట్లు అందజేసిన మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మి రవిందర్




**రాజాపూర్,జనవరి 07 ప్రభాతవార్త :** జడ్చర్ల మున్సిపల్ పట్టణంలో 12వ సౌత్ ఇండియన్ ఇన్విటేషనల్ కరాటే చాంపియన్‌షిప్ పోటీలను జడ్చర్ల మున్సిపల్ పట్టణం చంద్రగార్డెన్‌లో జికె మాస్టర్ షోటోఖాన్ కరాటే దూ ఇండియా వారు నిర్వహించడం జరిగింది. పోటీలకు చైర్‌పర్సన్ దోరేపల్లి లక్ష్మిరవిందర్ ముఖ్య అతిథిగా హాజరై పోటీల్లో గెలుపొందిన వారికి మెడల్స్,సర్టిఫికెట్‌లను బహూకరించారు. కార్యక్రమంలో కార్యనిర్వాహకులు అశ్వక్ మాస్టర్, ఇలియాస్ మాస్టర్, కృష్ణ మాస్టర్, వివిధ పట్టణాల కరాటే మాస్టర్లు, కరాటే స్టూడెంట్స్ పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**ఇటిక్యాల,జనవరి 07 ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఉదండాపురం గ్రామానికి చెందిన వడ్డె నరసింహులు (28) చికిత్స పొందుతూ శనివారం మధ్యాహ్నం మృతి చెందాడు. వివరాలు ఇలా ఉన్నాయి. కుటుంబ కలహాలు, ఆర్థిక ఇబ్బందులతో మృతుడు శుక్రవారం రాత్రి సమయంలో పురుగుల మందు సేవించగా చికిత్స కోసం గద్వాలలోని స్రవంతి ఆసుపత్రికి తరలించగా మెరుగైన చికిత్స కోసం కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్సపొందుతూ శనివారం మధ్యాహ్నం మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారని, తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై గోకారి తెలిపారు.



మృతుడు నరసింహులు (ఫైల్)

# కనుమరుగైన రేడియోలు...!

**సమాచారం కోసం ఒకప్పుడు అదేగతి**

**గతంలో ఇంటింటికో రేడియో**

**ఇప్పుడు గ్రామానికోటి కూడా లేనివైనం**





**దేవరకద్ర,జనవరి 07 ప్రభాతవార్త :** అప్పట్లో రేడియో అంటే ప్రజలు చెవి కోసుకునేవారు. దేశ సమాచారం మొత్తం తెలియాలంటే అప్పట్లో కేవలం రేడియోనే దిక్కు. పదిమంది గుమిగూడి ఉన్నారంటే అక్కడ రేడియో ఉన్నట్లే. గ్రామీణ ప్రజలకు వివిధ రకాల సమాచారాన్ని అందించటమే కాకుండా వినోదం, వైజ్ఞానానికి సంబంధించిన రేడియోలు నేడు కనుమరుగయ్యాయి. క్రమంగా టేప్ రికార్డర్లు, టూ ఇన్‌వన్ టేప్ రికార్డర్లు, టివిలు ప్రజలకు అందుబాటులోకి రావడం వల్ల రేడియో కార్యక్రమాలను వినే శ్రోతల సంఖ్య బాగా తగ్గిపోయింది. ఒకప్పుడు ప్రతి ఇంటిలో చోటును సంపాదించుకున్న రేడియోలు ప్రస్తుతం ఎక్కడా కనిపించడం లేదు. ఒకప్పుడు అంతంత మాత్రంగా జీవనోపాధి కలిగిన పేదలు ఎక్కువగా రేడియోలను ఖరీదు చేయలేని పరిస్థితుల్లో ఉన్నందున ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో రేడియోలను ఏర్పాటు చేసేవారు. వీటి ద్వారా శ్రోతలకు కావాల్సిన సమాచారంతో పాటు సుప్రభాతం, భక్తిగీతాలు, లలిత సంగీతం,కర్ణాటక సంగీతం, సినిమా పాటలు, రైతుల కోసం పాడిపంటల, కార్మికుల కార్యక్రమాలు, వార్తలు, చిన్నారుల కోసం బాలల కార్యక్రమాలు, వినోదం కోసం ఖవాలి, బుర్ర కథలు, మంచి మంచి నాటికలు నిర్ణీత వేళల్లో ప్రసారమయ్యేవి. ఇక ముఖ్యంగా వార్తలు ప్రసారమవుతున్న సమయంలో జనమంతా గుమికూడి నిశ్శబ్దంగా ఉంటూ వార్తల ద్వారా దేశ సమాచారాన్ని తెలుసుకునేవారు. అప్పటి న్యూస్ రీడర్లు కందుకూరి సూర్యనారాయణ, అద్దంకి మన్నార్, దుగ్గిరాల పూర్ణయ్య, శాంతి స్వరూప్, జి. సుబ్బారావు, దేవానందసాగర్ తదితరులు చదివే వార్తలను శ్రోతలు శ్రద్ధతో వినేవారు. వారు చదివే వార్తలు కన్నులకు కట్టినట్లు వినసొంపుగా ఉండేవి. అయితే గ్రామ పంచాయతీ కార్యాలయంలో రేడియో ఉన్న కొన్నాళ్ల తర్వాత గ్రామాల్లో అక్కడొకటి, ఇక్కడొకటి చొప్పున ఊరంతా రేడియోలు పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చాయి. రేడియోల ద్వారా రాష్ట్రపతి, ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి తదితర ప్రసంగాలను ప్రజలందరికి వినిపించేవారు. ఇంటికో రేడియో ఏర్పాటైన తర్వాత గ్రామ పంచాయతీలలో రేడియో మాయమై మెల్లగా టెలివిజన్‌లు వెలువడడం ఆరంభమయ్యాయి. సదరు వ్యక్తి సైకిల్‌పై ఏదైనా సంతకు వెళ్లాలన్న, పనిమీద నడుచుకుంటూ ఏ గ్రామానికైనా వెళ్లాలన్నా, రైతు నాగలి దున్నే సమయంలో కూడా రేడియో పాటలు వింటుండేవారంటే రేడియోలకు అంత క్రేజుండేది మరి. మెల్లగా వస్తున్న మార్పులకనుగుణంగా కేంద్ర ప్రభుత్వం ఆకాశవాణి పేరుతో ఓ ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసి ప్రభుత్వాల అధికార కార్యకలాపాలను ప్రజలకు తెలియజేసేవారు. అప్పట్లో తెలుగులో ఆకాశవాణి హైదరాబాద్, కడప, విశాఖపట్టణం, విజయవాడ కేంద్రాలతో పాటు సిలోన్ స్టేషన్ ద్వారా అన్ని భాషల పాటలు, వినోదాత్మక కార్యక్రమాలు ప్రసారమయ్యేవి. స్వాతంత్రోద్యమంలో కూడా రేడియోలు ప్రధాన ప్రచార సాధనాలుగా ఉపయోగపడేవి. అటువంటి రేడియోలు ప్రస్తుతం మచ్చుతునకైనా కనిపించటం లేదు.

**ఎవరు, ఎప్పుడు కనిపెట్టారు...** ప్రజలకు సమాచారంతో పాటు శ్రోతలకు వినోదాత్మకమైన కార్యక్రమాలు అందించిన రేడియోకు ఎంతో చరిత్ర ఉంది. 1860 సంవత్సరంలో స్కాటిష్ దేశానికి చెందిన ఫిజిసిస్ట్ జేమ్స్ క్లర్క్ మాక్సివెల్ అనే వ్యక్తి రేడియో తరంగాలు ఉన్నట్లు కనుగొన్నాడు. వీరి గురించి ఆయన ఎంతో పరీక్షించి విఫలమయ్యాడు. 1886వ సంవత్సరంలో జర్మనీ దేశస్థుడు హెయిన్ రిచ్ రుడాల్ఫ్ హెర్జ్ అనే ఫిజిసిస్టు ఆ తరంగాలను విద్యుత్‌కు సరఫరా చేసి సక్సెస్ అయ్యాడు. ఇటలీ దేశంలోని బోలోగ్నా ప్రాంతానికి చెందిన గుగ్లిల్మో మార్కోని 1901వ సంవతసరంలో ఏకంగా రేడియోను కనుగొన్నాడు. దానిద్వారా ప్రజలకు రకరకాల సమాచారాన్ని అందించేలా కృషిచేసి సఫలీకృతులయ్యాడు. ఈ రేడియో విధానం 1937 ఆగస్టు 17వతేదీన భారతదేశంలో ప్రవేశపెట్టారు. నాటినుంచి ఓ పదేళ్ల క్రితం వరకు రేడియోలు ఉండేవి. అవి ఇప్పుడు పట్టణాల్లోనే కాకుండా గ్రామాల్లో సైతం కనిపించడం లేదు. టెలివిజన్ వ్యవస్థ అందుబాటులోకి రావడంతో రేడియో మాటే కనుమరుగైపోయింది.

## అయ్యప్పస్వాముల ఇరుముడి కార్యక్రమం

**రాజాపూర్,జనవరి 07 ప్రభాతవార్త :** రాజాపూర్ మండలం, చొక్కంపేట గ్రామంలో అయ్యప్పస్వాముల ఇరుముడి కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన విజయ్ రాథోడ్

**రాజాపూర్,జనవరి 07 ప్రభాతవార్త :** బీబీనగర్ తండాకు 3.కి.మీ. మేర బిటి రోడ్డు మంజూరు చేసినందుకు గాను శనివారం ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని హైద్రాబాద్‌లోని తన నివాసంలో కలిసిన బిఆర్ఎస్ పార్టీ రాజాపూర్ మండల యూత్ వింగ్ ప్రధాన కార్యదర్శి విజయ్ రాథోడ్ కలిసి శాలువాతో సన్మానించి మొక్కను అందజేసి ధన్యవాదాలు తెలిపారు.



## విద్యార్థులను అభినందించిన పాఠశాల సిబ్బంది



**రాజాపూర్,జనవరి 07 ప్రభాతవార్త :** అగస్త్య విద్యాలయ (రాజాపూర్)కు చెందిన విద్యార్థులు జడ్చర్లలో జరుగుతున్న 12వ సౌత్ ఇండియా ఇన్విటేషనల్ కరాటే చాంపియన్‌షిప్ (విఐపి ఛాలెంజర్ కప్ 2023)లో పాల్గొని, అందులో తమ ప్రతిభా పాటవాలను ప్రదర్శించి పతకాలు సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ సురేందర్, కరాటే మాస్టర్ ఎండి గౌస్, పాఠశాల పిఇటీ బాలకృష్ణ, తోటి ఉపాధ్యాయుల బృందం అభినందించారు.

## రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థిని..



**కొత్తకోట,జనవరి 07 ప్రభాతవార్త:** మండల పరిధిలోని అప్పరాల పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న హైమావతి జిల్లా స్థాయిలో ప్రతిభను చాటి రాష్ట్రా స్థాయికి ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోపాల్ తెలిపారు. జిల్లా స్థాయిలో సాంఘీకశాస్త్రంలో ప్రతిభను చాటగా హైదరాబద్ లో ఈనెల 19న జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఆయన తెలిపారు. ఎంపికైన విద్యార్థిని ఉపాధ్యాయులు దేవన్న, గ్రామస్తులు తదితరులు అభినందించారు.

## బలీద్‌పల్లి బీఆర్ఎస్ అధ్యక్షున్ని పరామర్శించిన అడ్డాకుల జడ్పీటీసీ రాజశేఖర్ రెడ్డి..



**అడ్డాకుల,జనవరి 07 ప్రభాతవార్త:** మండల పరిధిలోని బలీద్‌పల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు సూగూరు నరసింహ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. విషయాన్ని తెలుసుకున్న అడ్డాకుల మండల జడ్పీటీసీ నల్లమద్ది రాజశేఖర్ రెడ్డి గ్రామానికి వెళ్లి నరసింహ ను పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలను తెలుసుకొని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, త్వరగా కోలుకోవాలని సూచించారు. జడ్పీటీసీ వెంట సింగిల్‌విండో అధ్యక్షులు జితేందర్ రెడ్డి, సర్పంచ్ పద్మా నరసింహ, శ్రీరాములు, శ్రీధర్ తదితరులు ఉన్నారు.

## డిసిఎంఎస్ చైర్మన్‌ను సన్మానించిన దళిత నాయకులు

**రాజాపూర్,జనవరి 07 ప్రభాతవార్త :** విదేశీ పర్యటన ముగించుకొని స్వదేశానికి తిరిగి వచ్చిన సందర్భంగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా డిసిఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డిని శనివారం తన గృహంలో కలిసి రాజాపూర్ మండల కేంద్రానికి దళిత నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి స్వదేశాగమన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో భీమగళ్ల నర్సింలు, బైండ్ల నర్సింహ, దాసరిగళ్ల శేఖర్, పల్లెరవి, పల్లె నర్సింలు, పల్లె నాగరాజు, దాసరిగళ్ల నరేష్, బీమగళ్ల మల్లేష్, టి. చెన్నయ్య, అనుపటి యాదగిరి పాల్గొన్నారు.

